ఊరూరా కొనసాగుతున్న బోనాల పండగ

నవతెలంగాణ- బాలానగర్



శ్రావణమాసంలో గ్రామంలో బోనాల సందడి కొనసాగుతున్నది. సంవత్సరానికి ఒకసారి వచ్చే ఈ పండగకు రాఖీ పౌర్ణమి, రాని బంధువులు బోనాల పండుగకు వచ్చి అక్కా చెల్లెళ్లకు తమ్ముళ్లకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలుపుకుంటారు. అదే విధంగా బోనాల పండుగ కూడా మహిళలు అధిక సంఖ్యలో పోచమ్మ, ఈదమ్మ, పలు దేవతలకు నిర్వహించుకున్నారు. గ్రామ పెద్దలు మహిళలు బోనాల సందడిలో పాల్గొన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్‌ను రద్దు చేయాలని ఎమ్మెల్యేకి వినతి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



ఎల్‌ఆర్‌ఎస్‌ను రద్దు చేసి రియలెస్టేట్ రంగాన్ని బ్రతికించాలని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రియల్ ఎస్టేట్ అసోసియేషన్ జాక్ (యం ఆర్ ఎ జాక్) అన్నారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో వేల కుటుంబాలు రియల్ ఎస్టేట్ రంగాన్ని నమ్ముకుని బ్రతుకుతున్నారని తెలిపారు.ఆ విషయాన్ని ముఖ్య మంత్రి దృష్టికి గతంలోనే తీసుకుని వెళ్లి పరిష్కారించాలని కోరారు. దానికి ముఖ్యమంత్రి కూడా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.మరోసారి మీ సమస్య ను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత వరకు మీకు న్యాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ అహ్మద్ అలి, హైదర్ అలీ, చందూ యాదవ్ , రవికిరణ్, ఇ.క్రిష్ణయ్యె , ఎ.రామస్వామి, ప్రవీణ్ కుమార్, హరిబాబు, ఆంజనేయులు, కిరణ్ కుమార్, టి.వెంకటేష్ గౌడ్, ఎల్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి ఫామ్‌హౌజ్ లెక్క తేలుస్తాం

- కాంగ్రెస్ పీసీసీ కార్యదర్శి వినోద్ కుమార్



నవతెలంగాణ-మహబూబ్‌నగర్

మహబూబ్ నగర్ పట్టణంలో ప్రభుత్వ భూములను కబ్జా చేసిన ఎవరిని వదలమని, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ నిర్మించుకున్న ఫామ్ హౌస్ లెక్క కూడా తేలుస్తామని కాంగ్రెస్ పార్టీ పీసీసీ కార్యదర్శి వినోద్ కుమార్ అన్నారు. పట్టణంలో సర్వేనెంబర్ 523లో అక్రమ 70 కట్టడాలను రెవెన్యూ అధికారులు అన్ని విధాలుగా క్షుణంగా విచారించిన తర్వాత కూల్చి వేశారని తెలిపారు. దీని మీద గతంలో మాజీ మంత్రి తమ్ముడు శ్రీనివాస్ గౌడ్ ఆయన గ్రూపు ఈ ప్లాట్లు ఇతరులకు అక్రమంగా అమ్ముకొని దొంగపట్టాలు సృష్టించారని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చిందని ఎక్కడ ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించుకున్న వదలకుండా రక్షించడమే వారి బాధ్యతని గుర్తు చేశారు. ఆ కూల్చివేతల్లో ఇద్దరికో ముగ్గురుకు అన్యాయం జరిగిందని వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చారు.అక్కడ కూల్చివేతలో మొత్తం దొంగ పట్టాలని అధికారులే తేల్చారని వారు అన్నారు.గత పది సంవత్సరాలుగా ఈ పట్టణంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ వారి తమ్ముడు దొంగల ముఠా చేసిన ప్రతి దాని బయట పెడతామని అతడు అక్రమంగా నిర్మించుకున్న ఫామ్‌హౌజ్ ప్రభుత్వ భూమి ఎంత ఉందో బయటికి వస్తుందని వారు తెలిపారు. ముందు నీవు నీతివంతుడు అయితే నీ తమ్ముడు ఆయన గ్యాంగ్ ను ఫస్ట్ పోలీసులకు స్వచ్ఛందంగా అప్పగించాలని తెలిపారు. హైదరాబాదులో పెద్దపెద్ద కోటీశ్వరుని ముఖ్యమంత్రి వదలడం లేదని ఈ పట్టణంలో నిన్ను ఎట్లా వదులుతామని వారు అన్నారు.ప్రజలెవరు వారి మాయమాటల్లో పడొద్దని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిజమైన లబ్ధిదారులకు తప్పక న్యాయం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, జిల్లా పార్టీ కార్యదర్శి సిరాజ్ కాద్రి, మల్లు నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వివక్ష

- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ-మహబూబ్‌నగర్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పట్ల వివక్ష చూపుతోందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. శుక్రవారం క్రిష్టియన్ పల్లిలో 523 సర్వే నెంబర్ బాధితులతో పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ధనికులకు నోటీసులు ఇచ్చి ఇండ్లు కూలగొట్టేందుకు సమయం ఇస్తున్న పాలకులు పేదల విషయంలో ఆలా ఎందుకు చేస్తుందని ప్రశ్నించారు. పేదల ఇండ్లను. కష్టం చేసి దాచుకున్న డబ్బులతో నిర్మాణం చేసుకున్నారని తెలిపారు. వికలాంగులు, అంధుల ఇండ్లను సైతం కులగోట్టడం అన్యాయం అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులకు తెలియకుండా కూల్చివేత జరగదు.. పేదలు ఉన్నారని, ఆపాలని ఆలోచన చేయలేదన్నారు. అందరికీ అండగా ఉంటానని తెలిపారు.అనంతరంఅక్కడఉన్న వారందరికీ భోజన సదుపాయం కల్పించారు. మాజీ మంత్రి వెంట పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్, ముడా అధ్యక్షులు గంజి వెంకన్న, సీనియర్ నాయకులు గణేష్, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, పాలసత్రి, ఇమ్రాన్, నవకాంత్, చిట్యాల సుధాకర్ ఉన్నారు.

శ్రీనివాస్ గౌడ్ 2000 దొంగ పట్టాలు సృష్టించి అమ్ముకున్నారు

- మున్సిపల్ చైర్మెన్ ఆనంద్ కుమార్ గౌడ్



నవ తెలంగాణ-మహబూబ్ నగర్

గత టీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ 2000 దొంగ పట్టాలు సృష్టించి అమ్ముకున్నారని మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ ఆరోపించారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ 523సర్వే నంబర్ లో జరిగిన అక్రమ కట్టడాల కూల్చివేత మొత్తం ఆయన గ్యాంగ్ చేసినవని గుర్తు చేశారు.. గత ప్రభుత్వం ప్రభుత్వ స్థలాలలో అక్రమంగా అడ్డగోలుగా అమ్ముకొని దళారుల కుంభకోణాలను ఈ ప్రభుత్వం బయటపడుతుందని తెలిపారు.ఒక రెండు మూడు చోట్ల చిన్నచిన్న ఘర్షణలు జరిగా తప్ప అందరు దొంగలే బయటపడ్డారని వారు అన్నారు. దళారులు చేసిన పనికి నిజమైన లబ్ధిదారులు నష్టపోయారని వారికి మేము న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఆ సర్వే నెంబర్ లో ప్రభుత్వం కేవలం ప్రతి ఒక్కరికి 60 గజాల స్థలం పట్టాయిస్తే అధికారుల విచారణలో ఒక్కొక్కరి పేరుతో 120 గజాల స్థలం ఎలా ఉంటాదని వారు ప్రశ్నించారు.గత మీ ప్రభుత్వ పాలనలో పేదలు గుర్తుకు రాలేదా ప్రతి చోట మీరు అమ్ముకున్నప్పుడు ఈ పేదలకు ఎందుకు న్యాయం చేయలేదని వారు ప్రశ్నించారు. ఇప్పుడు ప్రభుత్వం చేస్తున్న ఈ మంచి పనికి సపోర్టు చేయకపోగా కొంతమంది పేదలను అడ్డుపెట్టుకొని దళారులు ఆడుతున్న ఈ డ్రామాను ప్రజలు ఎవరు నమ్మొద్దని కోరారు. ఆ స్థలంలో నిజమైన లబ్ధిదారులు ఉంటే ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి న్యాయం చేస్తామని తెలిపారు. ఇవి లేఖల సమావేశంలో వైస్ చైర్మన్ సాబేద్ అహ్మద్, నరసింహులు ఇతర కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల నివారణపై అవగాహన

నవ తెలంగాణ మహబూబ్ నగర్

యువత మత్తుపదార్థాల బారిన పడకుండా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మాదకద్రవ్యాల నివారణ జిల్లా స్థాయి కమిటీలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని కళాశాలలు,ఉన్నత పాఠశాలలో మత్తు పదార్థాల నివారణ కమిటీలను ఏర్పాటు చేయాలని, ప్రిన్సిపాల్, అధ్యాపకులతో కూడిన ఈ కమిటీలు ప్రతినెల సమీక్షించాలని చెప్పారు.మాదకద్రవ్యాల నియంత్రణలో భాగంగా గంజాయి వంటి వాటి సాగు, అమ్మకం, కొనుగోలపై పోలీసు యంత్రంగం పటిష్ట నిఘా ఉంచాలని అన్నారు. కళాజాత బృందాల ద్వారా జిల్లాలో అన్ని గ్రామాలు, పట్టణ ప్రాంతాలలో విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పద్మ ,డిఎస్పి జివి రమణారెడ్డి ,జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు .

వికలాంగుల ఇళ్లపై దాష్టికం

- కూల్చిన ఇళ్లలో 25 వికలాంగులవే
- సర్టిఫికెట్ ఉన్నా.. బేఖాతర్
- లబోదిబో మంటున్న బాధితులు
- వైఎస్ కాలంలో పట్టాలిచ్చారు.. రేవంత్ కాలంలో కూల్చారు
- ఇంటినిర్మాణం చేసి ఇవ్వాలంటూ.. ఆందోళన



రెండు కళ్లు లేని అందులు. రెండు కాళ్లు చచ్చుబడి ఊడ్చుకుంటూ..ఉంటారు. తినడానికి చేతులు కూడా లేనివారు అక్కడ నివసిస్తుంటారు. వీరి దయనీయ స్థితిని చూసి 2005లో అప్పటి వైఎస్ ప్రభుత్వం క్రిస్టియన్‌పల్లి సర్వే నెంబరు 523లో ఒక్కొకరికి 60 జగాల స్థలలిచ్చారు. నెల నెలకు వచ్చే ఫించన్, పైసా పైసా అడుక్కోని జాగాలో ఒక రూము కట్టుకున్నారు.ఎవరు ఏమి చెప్పారో కానీ ఎస్సీ,ఎస్టీ, బీసీలకు చెంది వికలాంగుల ఇళ్లపై ప్రభుత్వం దాష్టికంగా ప్రదర్శించారు.కట్టుకున్న ఇళ్లను నేలమట్టం చేశారు. అప్పట్లో ఇచ్చిన సర్టిఫికెట్ ఉందని చెప్పినా..వినిపించుకోకుండ జేసీబీలతో ఇళ్లను కూల్చివేశారు. పేదలు వికలాంగులని కూడా చూడకుండా ఇళ్లను కూల్చడంతో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమౌవుతున్నాయి.వీరికి ప్రభుత్వమే ఇండ్ల నిర్మాణం చేసి ఇవ్వాలని కొరుతున్నారు.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

మహబూబ్‌నగర్ పట్టణంలో బడాబాబులు అనేక మంది కబ్జాలకు పాల్పడి అక్రమ నిర్మాణాలు అనేకం. ఒక పెద్ద చెరువులోనే 80 నిర్మాణాలను కబ్జాలకు పాల్పడుతుందన్నారు. ఇక్కడ కళాశాలలు, బేకరి, పెద్ద విల్లాసాలు సైతం ఉన్నాయి.వీటిని వదలిపెట్టి అధికారాలు కాళ్ల చేతులు, కళ్ల లేని వారిపై తమ ప్రతాపం చూయించారు. గురువారం నుండే జేసీబీలతో గుడిసెలు, చిన్నచిన్న నిర్మాణాలను నేలమట్టం చేశారు. బామినిఅనే మహిళ ఇంటిని నిర్మించుకొని ఉంది. ఈమెకు రెండు కాళ్ల చచ్చు పడిపోయాయి. బర్త మరుగుజ్జు ఇతనికి ఎటువంటి పనిచేయలేడు.ఇద్దరికి 2005లో అప్పటి ప్రభుత్వం 60 జగాల స్థలం





ఇచ్చింది. అక్కడ రెండు రూములు వేసుకున్నారు. గురువారం ఉదయం జేసీబీతో వచ్చిన అధికారులు కనీసం సమాను కూడా తీయకుండానే కూల్చి నేలమట్టం చేశారు. మరో మహిళ సంధ్య ఆమే భర్త వెంకటేష్‌లు నివసిస్తున్నారు. భార్యకు కళ్లలేవు.భర్త వెంకటేష్‌కు కాళ్ల లేవు. భార్య కాన్పు కోసం ఆస్పత్రిలో ఉంటే కనీసం సమాచారం ఇవ్వకుండా కూల్చారు. శకీల బేగం ఈమెకు రెండు కాళ్ల లేవు. భర్త సైతం అవిటి వాడే. నెలకు వచ్చే ఫింఛనుతో బతుకుతోంది. సువర్ణ కు కళ్లలేవు. భర్త వెంకటేష్ కాళ్ల లేవు. పల్లి మల్లయ్యకు కాళ్ల లేవు. మధుసుదన్‌రెడ్డికి చేయ్యి లేదు.మరో మహిళ సుగుణమ్మకు కాలు చేయ్యి రెండూలేవు.శంకర్‌కు రెండు కాళ్ల పనిచేయడం లేదు. నర్సింహ కాలు లేదు. శాంతయ్యకు కాళ్ల లేవు. ఈరన్నకు రెండు కళ్ల లేవు. తహరాబికి రెండు కళ్ల లేవు. వెంకటరాములుకు కాలు చేతులు లేవు. కరుణకు కాళ్ల లేవు. బెడ్‌మీద నుంచి బయటకు రాలేదు.ఇలా 25 మంది వికలాంగుల ఇళ్లలను నేలమట్టం చేశారు. నెలనెల వచ్చే ఫించన్‌తో నిర్మించుకున్న ఇళ్లను కూల్చడంతో వీరు రోడ్డున పడ్డారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మానవీయ కోణంలో ఆలోచించి కూల్చిన వాటిని తిరిగి నిర్మించి ఇవ్వాలని ప్రజా సంఘాల వారు కోరుతున్నారు.



వికలాంగులను అడ్డం పెట్టుకొని ఆక్రమాలు చేస్తే..ఊరుకోం



523 సర్వేనెంబరులో వికలాంగులు ఉంటే వారికి న్యాయం చేస్తాం. ముఖ్యంగా వికలాంగులను అడ్డం పెట్టుకొని అక్రమాలకు పాల్పడితే చూస్తూ ఊరుకోం. గతంలో ఏమి జరిగిందో ఈ జిల్లా ప్రజలకు తెలుసు. ఇప్పుడు జరుగుతున్న సమస్యల పట్ల జిల్లా ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వికలాంగులు తమ సర్టిఫికెట్లతో ఎమ్మార్వోను కలవాలి. వాస్తవాలు ఉంటే న్యాయం చేస్తాం.ఇప్పటికే నిర్మించిన ఆవాసాలలో వారికి అవకాశం కల్పిస్తాం.

యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే, మహబూబ్‌నగర్

మేము 100 శాతం వికలాంగులం. మాకు న్యాయం చేయండి

మాకు కష్టం చేయడానికి కాళ్ల చేతులు లేవు. నెలకు వచ్చిన ఫించన్ డబ్బులను కూడబెట్టుకొని ఒక రూము ఏర్పాటు చేసుకున్నాం. అధికారలు సమాచారం ఇవ్వకుండా కూల్చేశారు. బట్టలు, బియ్యం, పట్టా కాగితాలు, వస్తు సామాగ్రి మొత్తం మట్టిలో కలిసింది. మాకు న్యాయం చేయకపోతే మరణమే శరణ్యం.

బొజ్జి, వికలాంగులు క్రిష్టియన్‌పల్లి, మహబూబ్‌నగర్ జిల్లా

పేదల ఇళ్లను కూల్చడం సరికాదు



మహబూబ్‌నగర్ జిల్లా క్రిష్టియన్‌పల్లి 523 సర్వేనెంబరులో నిర్మించుకున్న వికలాంగుల ఇళ్లను కూల్చడం భావ్యం కాదు. వారికి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా సమాచారం చెప్పకుండా కూల్చితే వారి తిండి గింజలు బట్టలు కాగితాలు మట్టిలో కలిశాయి. పైసా పైసా అడుక్కుని నిర్మించు కున్న ఇళ్లను కూల్చడం భావ్యం కాదు. ఇప్పటికైనా ప్రభుత్వం వికలాంగులకు న్యాయం చేయాలి. లేనిచో ప్రజల నుండి వ్యతిరేకత తప్పదు.

కిల్లెగోపాల్ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్‌చార్జీలు పెంచాలి :కేవీపీఎస్





నవతెలంగాణ- జడ్చర్ల

సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్‌చార్జీలు పెంచాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లెల మాణిక్యం రాజు అన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్‌చార్జీలు పెంచాలని,కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, హాస్టల్లో మౌలిక వసతుల పనులకు నిధులు కేటాయించాలని కేవీపీఎస్ ఆధ్వర్యం జడ్చర్ల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం హాస్టల్ విద్యార్థుల మిస్ చార్జీలు పెంచకపోవడం వల్ల విద్యార్థులు నాసిరకమైన భోజనం తినవలసి వస్తుందన్నారు. రోజు రోజుకు ధరలు పెరుగుతున్నాయి, పెరిగే ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెరగడం లేదన్నారు. మూడు నుంచి ఏడు తరగతుల వరకు 750రూపాయలు, 8 నుంచి 10 తరగతి వరకు 950 రూపాయలతో నెల రోజులు ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం పెట్టా లన్నారు.పెరిగేదారులకు అనుగుణంగా కాస్మోటిక్ చార్జీలు 200 కి పెంచాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు లక్ష్మీదేవి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు.జగన్, సీఐటీయూ నాయకులు సత్యం, జిల్లా కమిటీ సభ్యులు మనోహర్, హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు

బాలానగర్ : బాలానగర్ మండలంలో ఉన్న సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలని, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, హాస్టల్లో మౌలిక వసతులపనులకు నిధులు కేటాయించాలని కేవీపీఎస్ ఆధ్వర్యం శుక్రవారం బాలనగర్ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఎమ్మార్వో మాట్లాడుతూ మేము హాస్టల్ విసిట్ చేసినవ్, వివరాలని కలెక్టర్‌కి పంపినామని చెప్పినామని తెలిపారు.ఈకార్యక్రమంలో కేవీపీఎస్ కమిటీ సభ్యులు మనోహర్, హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యారంగం పై సిఎం సమీక్ష చేసి సమస్యలు పరిష్కరించాలి

- ఫీజు బకాయిలు విడుదల చేయడంలో సీఎం ది నిర్లక్ష్యం
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్



నవ తెలంగాణ మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్రం లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యాశాఖ సీఎం రేవంత్ రెడ్డి వద్దనే ఉంది కాబట్టి విద్యారంగం పై సమీక్ష చేసి సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్య ధోరణి సరికాదని వెంటనే పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి పొట్ట లక్ష్మణ్,, డిమాండ్ చేశారు.శుక్రవారం స్థానిక సురవరం వెంకటరమణ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం సమస్యలతో సతమతమవు తుందనిన్నారు. గురుకుల విద్యార్థుల మరణాలు బాధాకరమని గురుకులాల్లో విద్యార్థులకు పరిష్కరించి కల్పించి, విద్యార్థులకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉండాలని వారు డిమాండ్ చేశారు. గురుకులాల్లో జరిగిన మరణాలపై విచారణ జరిపించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తున్నామని చెపుతున్న సిఎం రేవంత్ రెడ్డి మీ వద్దే విద్యాశాఖ ఉంది కదా మరి ఎందుకు విద్యారంగానికి ఇచ్చిన హామీల అమలుకు కృషి చేయటం లేదని ప్రశ్నించారు. విద్యార్థులకు ల్యాప్ టాప్ లు, ఎలక్ట్రిక్ స్కూటీలు, అయిదు లక్షల విద్యార్థి భరోసా కార్డు లు మండలానికో ఇంటర్నేషనల్ పాఠశాల ఏర్పాటు హామీలను వెంటనే అమలు చేయాలని, హామీల అమలకు విద్యరంగ సమస్యల పరిష్కారం పై సీఎం రేవంత్ రెడ్డి వెంటనే సమీక్ష చేసి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలన్నారు. మే 21న యూనివర్సిటీల వీసీల పదవి కాలం ముగిసిందని 15 రోజుల్లో పూర్తి స్థాయి వీసీలను నియమిస్తామని చెప్పిన సిఎం రేవంత్ రెడ్డి ఇప్పటికీ వీసీల నియామకం చేపట్టాక పోవడం సరికాదని ఇంచార్జ్ వీసీ ల వల్ల యూనివర్సిటీ లల్లో విద్య ప్రమాణాలు తగ్గుతున్నాయని వెంటనే సెర్చ్ కమిటీ సమావేశాలు నిర్వహించి యూనివర్సిటీలకు పూర్తి వీసీలను నియమించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని సంక్షేమ హాస్టలల్లో మౌలిక వసతులు కల్పించి అద్దె భవనాల్లో కొనసాగుతున్న హాస్టళ్లకు కొత్త భవనాలు నిర్మించి పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మణికంఠ రెడ్డి,పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారుఈ సమావేశంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బి బాలకిషన్ ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్. సి.రాజు జిల్లా నాయకులు సురేష్ మధు శేఖర్ నరేష్ రాజశేఖర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలను నిలివేయాలి

- ప్రజాసంఘాల సంఘాల నాయకులు



నవతెలంగాణ- జడ్చర్ల

ఎఫ్టిఎల్ పరిధిలోని అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలంటూ ప్రజాసంఘాల అన్నారు.ఎఫ్టిఎల్ పరిధిలోని అక్రమ నిర్మాణాలను నిలిపవేయాలంటూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తహసిల్దార్ సత్యనారాయణ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఉదయమిత్ర ఎస్ యాదగిరి మాట్లాడుతూ జడ్చర్లలో ఉన్న నల్లకుంట ఊర చెరువును కాపాడాలన్నారు. భవిష్యత్ తరానికి నిరంధించే చెరువులు కుంటలన్నీ కబ్జాల గురవుతుంటే స్థానికంగా ఉన్న ప్రజలు ముఖ్యంగా ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకోవాలని కోరారు.బాదేపల్లి లోని చెరువుకుంటలను అక్రమంగా కబ్జాకు గురవుతున్నాయన్నారు. భవిష్యత్తులో ప్రజల తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం బాదేపల్లి నడిబొడ్డున ఉన్నటువంటి నల్లకుంట చెరువులో అక్రమ నిర్మాణాలను శిఖం ఎఫ్‌టీఎల్‌బఫర్ జోన్ లలో నాలాలు కాపాడాలన్నారు. అధికారులు తక్షణమే జోక్యం కల్పించుకొని నిర్మాణాలను కూల్చి వేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు సత్తయ్య, భాగీ కృష్ణయ్య, కౌన్సిలర్లు ఉమా శంకర్ గౌడ్ కోట్ల ప్రశాంత్ రెడ్డి అనిల్ కుమార్ పోలీస్ జగన్, శ్రీను నాయక్ ,లక్ష్మీదేవి పాల్గొన్నారు

ఇండియన్ బిజినెస్ స్కూల్ తో ఎన్టీఆర్ కళాశాల అవగాహన

నవతెలంగాణ-మహబూబ్ నగర్

ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ అండ్ పీజీ స్వయం ప్రతిపత్తి కళాశాల తో ఇండియన్ బిజినెస్ స్కూల్ మధ్య అవగాహనను పెంపొందించడానికి ప్రయోజనకరమైన ప్రాంతాలలో మూడు సంవత్సరాల పాటు ఉచితంగా కార్యకలాపాలు నిర్వహించుటకు సహకార విధానంపై ఒప్పందం కుదుర్చుకోవడం కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. శుక్రవారం కళాశాలలో ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. సందర్భంగా కళాశాలలో గ్రాడ్యు యేషన్ తర్వాత ఆధునిక పోకడలకు కెరీర్ ను ఎంచుకోవడం అనే అంశంపై ఒకరోజు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. దీనిలో టి. సురేష్ డిప్యూటీ చీఫ్ మేనేజర్ (ఐసిఎఫ్ఎఐ) ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ ఫైనాన్షియల్ అనాలసిస్ట్ ఆఫ్ ఇండియా బిజినెస్ స్కూల్, గారు మాట్లాడుతూ ప్రస్తుతం మీరు వాడుతున్న ప్రతి వస్తువు కార్పోరేట్ కంపెనీ తయారుచేసినవే, అధిక నైపుణ్యాలు ఉంటేనే ఇలాంటి కంపెనీల్లో ఎంపిక కావచ్చు. కెరీర్ పురోగతి మార్గంలో మీకు సహాయపడే వివిధ అంశాలపై లోతైన జ్ఞానాన్ని అందించడమే లక్ష్యం అంటూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కార్పొరేట్ కంపెనీల్లో ఉపాధి అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజేంద్రప్రసాద్,సెల్ కన్వీనర్ డాక్టర్. పద్మ అనురాధ, అమీనా ముంతాజ్ జహాన్, డాక్టర్. శ్రీదేవి, ఉషా లక్ష్మి ,వాసంతి, పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
శనివారం | ఆగస్టు 31, 2024 | www.navatelangana.com

రుణమాఫీ పై ప్రత్యేక పరిశీలన

నవతెలంగాణ- ఆత్మకూరు

మండల పరిధిలోని రైతులకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రెండు లక్షల రుణమాఫీలో కొందరికి మాఫీ రాకపోవడంతో వాటికి సంబంధించిన వివరాలను సేకరించడానికి ప్రత్యేక పరిశీలన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం రోజు బాలకృష్ణాపురం గ్రామంలో నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమం నందు ముఖ్యంగా ఒకే కుటుంబంలోని సభ్యులు ఎంతమంది ఉన్నారనే విషయాన్ని పరిశీలించడం జరుగు తుందన్నారు. వాటి వివరాలను ఒక దరఖాస్తు ఫారాన్ని పూర్తి చేసి అట్టి కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు జిరాక్స్ కాపీలతో ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



బస్సు సౌకర్యం కల్పించాలని రాస్తారోకో

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ గోవర్ధనగిరి , గోపాల్ దీన్నే గ్రామాల కమిటీల ఆధ్వర్యంలో గోవర్ధనగిరి బస్టాండ్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి మహబూబ్బాషా మాట్లాడుతూ గోవర్ధనగిరి, గోపాల్దిన్నె గ్రామాల మీదుగా వీపనగండ్ల మండల కేంద్రానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో వృద్ధులు, విద్యార్థులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు నిరంజన్, ఖాజా హుస్సేన్, రవి ప్రసాద్, నాయకులు మదగం శ్రీనివాసులు, అహ్మద్, కృష్ణయ్య, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



నేడు బీరం హర్షవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల కేంద్రంలో కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలను 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందని బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని ఆ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన, బొలెమోని, లక్ష్మీ దేవమ్మ 14000 కే, శ్రీలత 9000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు కావడం జరిగింది.అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఉంటే, వైద్యం అందించడానికి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్లి వారి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు చేయడం జరిగిందన్నారు. మంజూరైన చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు.మాజీ ఎంపీటీసీ పెంటయ్య కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కుమ్మరి వెంకటస్వామి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.కార్యక్రమంలో, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బి, వెంకట స్వామి ,సుధాకర్ రెడ్డి, గట్టు రాజయ్య తదితరులు పాల్గొన్నారు

జూరాల ప్రాజెక్టులో నిలిచిన విద్యుత్ ఉత్పత్తి.

నవతెలంగాణ -ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిధిలోని లోయర్ జూరాల ప్రాజెక్టు నందు నీటి వరద ఉధృతి ఎక్కువగా ఉండటం వలన, వరద నీరు తిరిగి వెనుకకు రావడం వలన విద్యుత్ ఉత్పత్తి తాత్కాలికంగా నిలిపివేసినట్లు ప్రాజెక్టు సూపరెండెంట్ (ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్) ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జూరాల ప్రాజెక్టు నందు ఐదు యూనిట్లలో 123. 186 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి అయినట్లు ఆయన పేర్కొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే చేయూత

నవతెలంగాణ పెబ్బేరు

పెబ్బేరు పురపాలక కేంద్రంలో అనారోగ్యంతో మృతి చెందిన రెండు కుటుంబాలకు వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి చేయూత కింద రూ. ఐదు వేల చొప్పున నగదు అందించారు. ఒకటో వాడు అంబేద్కర్ నగర్ కాలనీ చెందిన గంధం బాలస్వామి, ఐదో వార్డు చెలిమిళ్లకు చెందిన గాడిముడి పెంటమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని ఆయా అవార్డు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే మెగారెడ్డి దృష్టికి తీసుకుపోగా ఇరువురి కుటుంబాలకు 5000 చొప్పున ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో నాయకులు గంధం రాజశేఖర్, వినయ్, పాండు, రాములు, రాజ గౌడు, మాసన్న కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

' ఇండ్ల స్థలాలను కేటాయించాలి'

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు నుండి వనపర్తి వెళ్లే రహదారి లో రోడ్డు విస్తరణలో ఇల్లు, స్థలాలు కోల్పోయిన బాధితులు మున్సిపల్ చైర్పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి, కమిషనర్ ఆదిశేష కు, శుక్రవారం వినతిపత్రం అందించినట్లు బాధితులు స్వామి శ్యామ్లాల్ జానకిరామ్ తదితరులు తెలిపారు. రోడ్డు విస్తరణలో భాగంగా ఇండ్లు, ఇండ్ల స్థలాలను కోల్పోయామని, నెలలు గడుస్తున్న తమకు ప్రభుత్వం డబల్బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని వారు తెలిపారు. తమకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకపోయినా, పురపాలక పరిధిలోని ఇండ్ల స్థలాలను కేటాయించి పట్టాలు పంపిణీ చేయాలని వారు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు.కార్యక్రమంలో బాధితులు జనార్ధన్ గౌడ్, మహాదేవుడు, భారతి, రాముడు, ఎల్లన్న గౌడు, సదామని ఉన్నారు.

నేడు మండల స్థాయి ఆటల పోటీలు

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణలో నేడు మండల స్థాయి ఆటల పోటీలను నిర్వహించనున్నట్లు మదనాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దిలేటి తెలిపారు.ఈ ఆటల పోటీలలో మండలంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుండి విద్యార్థిని,విద్యార్థులు హాజరై కబడ్డీ, ఖోఖో,వాలీబాల్ పలు రకాల ఆటలను ఆడుతారన్నారు.మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారు జిల్లా స్థాయిలో ఆడేందుకు ఎంపిక అవుతారని వెల్లడించారు.అందరూ హాజరై ఆటల పోటీలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

యుడై ప్లస్ ఆక్టివిటీ పై ఒకరోజు శిక్షణ

నవతెలంగాణ -వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల యందు యుడై ప్లస్ ఆక్టివిటీ పైన యమ్ ఇ ఓ లకు, ఎమ్ ఎన్ ఓ లకు, సీఆర్పీలకు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లకు ,కంప్యూటర్ ఆపరేటర్లకు ,ప్రైవేట్ పాఠశాలల ప్రిన్సిపల్, లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఎంఐఎస్ అండ్ ప్లానింగ్ కోఆర్డినేటర్ కేతూరి శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎం గోవిందరాజులు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని యాజమాన్యాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రిన్సిపాల్ లు యు డై ప్లస్ పోర్టల్ నందు డిసిఎఫ్ ఫార్మాట్ ను ఎలా నింపాలో ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు మధురై మహానంది, ఏఎస్సీ, జి నారాయణమ్మ , ఏపీవో శ్రీధర్ రెడ్డి డిఎస్ఓ ఎం శ్రీనివాసులు మండల విద్యాధికారులు ఎఫ్ ఎల్ఎన్ మండల నోడల్ ఆఫీసర్లు,ఎంఐఎస్ కోఆర్డినేటర్లు డాటా ఎంట్రీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ- వీపనగండ్ల

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామంలో శుక్రవారం డ్రై డే కార్యక్రమంలో భాగంగా గ్రామంలో తిరిగి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో మండల స్పెషల్అధికారి చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్, అంగన్వాడీ కార్యకర్తలు ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

బాధిత కుటుంబాలకు అండగా ఉంటా: ఎమ్మెల్యే

నవతెలంగాణ- వనపర్తి

బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి భరోసానిచ్చారు. ఈనెల 28వ తేదీ బుధవారం సాయంత్రం పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామం వద్ద చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుల కుటుంబాలను ఎమ్మెల్యే శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఎల్లవేళలా బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని, ఆదేరువు కోల్పోయిన ఆ కుటుంబాలకు ఎలాంటి లోటు లేకుండా చూసు కుంటానని ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు. మొదటగా మృతి చెందిన యువకుడు శ్రీపురంచందు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి వారి తల్లిదండ్రులను ఓదార్చి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా కల్పించారు. తక్షణ సహాయంగా రూ.25000 అందించారు. అనంతరం మరో యువకుడు కావలి అశోక్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కుటుంబాలకు ఎలాంటి లోటు లేకుండా చూసుకుంటానని... ఎలాంటి అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. కుటుంబ సభ్యులకు రూ .25 వేల రూపాయలను తక్షణ సహాయం కింద ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, గ్రామ పెద్దలు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వే త్వరగా పూర్తి చేయాలి

• జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవ తెలంగాణ వనపర్తి

స్పెషల్ సమ్మరీ రివిజన్ లో భాగంగా ఇంటింటి సర్వే త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ ద్వారా వనపర్తి జిల్లాలోని జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓ లు, పంచాయతీ సెక్రటరీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి స్పెషల్ సమ్మరీ రివిజన్, దోమల నివారణ వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఇంటింటి సర్వేలో వనపర్తి జిల్లా చాలా వెనుకబడి ఉందని సర్వే వేగం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఇంటింటి సర్వే ద్వారా 2008 కంటే ముందు పుట్టిన వారి జాబితా 2011 జనాభా లెక్కర ప్రకారం అప్పుడు 4-6 సంవత్సరాల వయస్సు ఉన్న యువత నుండి ఫారం (6) తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే ఎంతమంది ఉంటారో నివేదికను అందరూ తహశీల్దార్లకు ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా పంచాయతీ సెక్రటరీల వద్ద డెత్ రిజిస్టర్ ఉంటుందనీ, దాని ఆధారంగా ఫారం 7 తీసుకొని నోటీస్ జారీ చేసి జాబితా నుండి మరణించిన వారిపేర్లను జాబితా నుండి తొలగించాలని ఆదేశించారు.జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ వద్ద పెన్షన్ పొందుతున్న దివ్యాంగుల జాబితా ఇవ్వడం జరుగు తుందని అట్టి జాబితా ఆధారముగా దివ్యాంగుల నుండి ఫారం (8) తీసుకొని అందరినీ పి.డబ్ల్యూ. డి.జాబితాలో చేర్పించాలని సూచించారు. సర్వే లో ఈ మూడు అంశాలపైన దృష్టి పెట్టా లని రెండు రోజుల్లో సర్వే 30 శాతం పూర్తి కావాలని లేనిపక్షంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ హెచ్చరించారు. అదేవిధంగా పోలింగ్ స్టేషన్ల మార్పు చేర్పులు ఉంటే ప్రతిపాదనలు సిద్ధం ఇవ్వాలని ఆదేశించారు. సెప్టెంబర్ 2 వరకు మెర్జింగ్ ప్రక్రియ పూర్తి కావాలన్నారు. సెప్టెంబర్ 6వ తేదీన గ్రామ పంచాయతీ వారీగా ముసా యిదా ఎలక్టరల్ రోల్ ప్రింటింగ్ చేసి పోలింగ్ స్టేషన్లో పెట్టాల్సి ఉంటుందన్నారు. ఇంటింటికీ పాంప్లెట్స్ పంచడం, చెత్త సేకరణ ట్రాక్టర్ ద్వారా టామ్ టామ్ చేయిం చడం ప్రతి గ్రామంలో, మున్సిపాలిటీలో జరగాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలక్టర్ రెవెన్యూ యం నగేష్, ఆర్డీవో పద్మావతి, డిపిఒ రమణమూర్తి, జడ్పి సిఇఓ యాదగిరి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఉమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి జయచంద్ర మోహన్, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, పంచాయతీ సెక్రటరీ లు పాల్గొన్నారు.



స్వచ్ఛదనం,పచ్చదనాన్ని పాటించాలి : కలెక్టర్

నవతెలంగాణ - మదనాపురం

వర్షాకాలంలో దోమలు ప్రబలకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వైద్య అధికారులకు సూచించారు.శుక్రవారం నాడు డ్రైడే సందర్భంగా మదనాపురం మండలంలోని గోపన్ పేట, నర్సింగపురం గ్రామాలను సందర్శించారు.మొదటగా గోపన్ పేట సబ్ సెంటర్లో మొక్కను నాటి నీరు పోసిన జిల్లా కలెక్టర్ స్వచ్ఛదనం పాటిస్తూ పచ్చదనాన్ని పరిరక్షించాలన్నారు.అవుట్ పేషంట్,మందుల నిల్వల రికార్డులను చూసి పలు అంశాలపై వివరించారు. నర్సింగపురం గ్రామాలలో చేపడుతున్న పారిశుద్యం,స్వచ్ఛదనం,పచ్చదనం వంటి వాటిని రోడ్లపై నడుస్తూ పరిశీలించి మాట్లాడారు.డెంగ్యూ,మలేరియా,ఫైలేరియా జ్వరాలు రాకుండా గ్రామీణ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,నీరు నిల్వ ఉండకుండా దోమల నివారణకు మందును పిచికారి చేయించాలని అధికారులకు ఆదేశించారు.ముఖ్యంగా పారిశుధ్య పనులపై దృష్టి సారించి పరిశుభ్రతను పాటించాలన్నారు.అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.అక్కడ రక్త పరీక్షలు సరిగ్గా చేస్తున్నారా లేదా అని పరిశీలించారు.కార్యక్రమంలో జిల్లా వైద్య ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సాయినాథ్ రెడ్డి,డాక్టర్ పరిమళ,మండల ప్రత్యేక అధికారి మల్లిఖార్జున్,తహశీల్దార్ అబ్రహాం లింకన్,ఎంపీడీఓ ప్రసన్న కుమారి,డాక్టర్ భవాని రెడ్డి, ఆర్ఐ రాజేశ్వరి, ఏపిఓ బాలయ్య,ఆయా గ్రామాల నాయకులు, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాలను కలెక్టర్ తనిఖీ

వర్షాకాలంలో నిలువ నీరు ఉండకుండా ఎప్పటికప్పుడు డ్రై డే కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించి దోమలు వ్యాప్తి చెందకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం డ్రై డే కార్యక్రమం సందర్భంగా జిల్లాలో చేపడుతున్న పారిశుధ్య కార్యక్రమాలు, వివిధ గ్రామాల్లో వచ్చిన ప్రాంతాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. కొత్తకోట మున్సిపాలిటీలో 4, 11వ వార్డులు, మదనాపూర్ మండలంలో గోపన్‌పేట ప్రాథమిక సబ్ సెంటర్, నర్సింగాయపల్లి, మదనాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కొత్తకోట మండలం నాటెవల్లి గ్రామ పంచాయతీల్లో పర్యటించారు.గోపన్‌పేట ప్రాథమిక సబ్ సెంటర్లో మొక్కను నాటిన కలక్టర్ అవుట్ పేషంట్స్ రిజిస్టరు, మందుల నిల్వ రిజిస్టర్‌ను పరిశీలించారు. జిల్లా వైద్య శాఖ నుండి ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సాయినాథ్ రెడ్డి, డాక్టర్ ప్రవలిక, కొత్తకోట ప్రత్యేక అధికారి స్వరన్ సింగ్, మదనాపూర్ ప్రత్యేక అధికారి మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ సూర్య కుమార్, తహశీల్దార్లు జి. బాల్‌రెడ్డి, అబ్రహం లింకన్,ఎంపీడీఓలు, ఇతర వైద్య సిబ్బంది తదితరులు కలక్టర్ వెంట ఉన్నారు.



ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలి :సీపీఐ(ఎం)

నవతెలంగాణ-వీపనగండ్ల

ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ అన్నారు. సీపీఐ(ఎం) వీపనగండ్ల మండల కమిటీ సమావేశం ఎం కృష్ణయ్య అధ్యక్షతన పార్టీ మండల కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్ మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా పాసు బుక్ ఉన్న ప్రతి రైతుకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని చెప్పి చెయ్యక పోవడం దారుణమన్నారు. ఇప్పటివరకు 50 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగింద న్నారు. రేషన్ కార్డు లేదని ఆధార్ కార్డు లింక్ లేదని ఇతర టెక్నికల్ అంశాలతో రైతులను గందరగోళ



పరుస్తున్న అన్నారు. 2 లక్షల రూపాయలు ఉన్న రైతులకు పైన ఉన్న డబ్బులు కడితే ఇస్తామంటున్నారు కానీ బ్యాంకుల దగ్గరికి వెళితే కట్టించుకోవడం లేదు. కాబట్టి ఎలాంటి షరతులు లేకుండా ఏకకాలంలో ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతు భరోసా అభిప్రాయాల పేరుతో కాలయాపన చేసి రైతులకు పెట్టుబడి సహాయం చేయకుండా నిర్లక్ష్యం చేయడం సరైన పద్ధతి కాదన్నారు.రైతులు పెట్టుబడి కోసం ప్రైవేటు వడ్డీలు తీసుకొని వ్యవసాయం చేస్తుందన్నారు. వెంటనే రైతు భరోసా డబ్బులు రైతులకు జమ చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా మూడవ మహాసభలు నవంబర్ 9,10 తేదీలలో వీపనగండ్ల మండల కేంద్రంలో నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ మహాసభ జయప్రదం కోసం సెప్టెంబర్ 14వ తేదీన ఆహ్వాన సంఘం ఏర్పాటు చేయబోతున్నట్లు వారు తెలిపారు. మహాసభ జయప్రదం కోసం మండలం లోని ప్రముఖులు, మేధావులు, వ్యాపారులు, రైతులు, కూలీలు, ప్రజా ప్రతినిధులు అందరూ సహకరించాలని కోరారు.లిఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఎం కృష్ణయ్య, మహబూబాషా, మురళి, మండల నాయకులు ఆరు మౌలాలి, సిహెచ్ వెంకటయ్య, ఖాజా హుస్సేన్, రవి ప్రసాద్, వి కృష్ణయ్య,బాలగౌడు, నిరంజన్, నాగరాజు, రాముడు పాల్గొన్నారు.

దొంగతనం కేసులో నిందితుడికి జైలు శిక్ష

నవతెలంగాణ- వనపర్తి రూరల్

దొంగతనం కేసులో నిందితుడికి జైలు శిక్ష మరియు జరిమానా విధించినట్లు వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కేసు వివరాలను తెలుపుతూ కడుకుంట్ల గ్రామానికి చెందిన మండ్ల ఎల్లమ్మ మే 9 2004 న తన ఇంటి ముందు నిద్రిస్తుండగా అదే గ్రామానికి చెందిన రాములు మధ్య రాత్రి ఆమె పడుకున్నప్పుడు ఆమె సంచిలో నుండి 2000 రూపాయలను దొంగిలించాడని పోలీస్ స్టేషన్లో కంప్లయింట్ ఇచ్చారని దీనిపై చార్జిషీట్ మెజిస్ట్రేట్ నందు చార్జిషీట్ వేయడం జరిగిందని అప్పటినుండి ఈ కేసు కోర్టులో నడుస్తూ శుక్రవారం నాటికి సెకండ్ అడిషనల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో 9 మంది సాక్షిలతో కోర్టులో ప్రవేశపెట్టగా జిల్లా జడ్జి జానకి నేరస్తులపై నేరం రుజువు కావడం వలన 16 నెలల జైలు శిక్ష 200 రూపాయుల జరిమానా విధించారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కేసు ఇన్వెస్టిగేషన్ చేసిన పోలీసు అధికారులను పబ్లిక్ ప్రాసిక్యూటర్ సునీతను, కోర్టు కానిస్టేబుల్ ఖాదర్ ,కోర్టు వర్టికల్ ఇంచార్జ్ కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లను సిబ్బందిని ఆయన అభినందించారు.

ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచాలని సీపీఐ(ఎం) నాయకులు రాస్తారోకో

నవతెలంగాణ వనపర్తి రూరల్

ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచాలని శుక్రవారం పాత వ్యవసాయ మార్కెట్ వద్ద రాస్తారోక్ నిర్వహించారు అనంతరం వనపర్తి ఆర్టీసీ డిపో పర్యవేక్షకులు కృష్ణయ్యకు సీపీఐ(ఎం) ప్రతినిధుల బృందం,సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్రెడ్డి పట్టణ నాయకులు పరమేశ్వర చారి, రమేష్, జి మదన్ ,నందిమల్ల రాములు, విజయ్ కుమార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకాన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిందని ఇందుకు గాను సీపీఐ(ఎం) పార్టీ హర్షం వ్యక్తం చేస్తుందన్నారు. గతంలో వివిధ వాహనాల్లో వెళ్లే ప్రజలు మహిళలు ఉచిత బస్సు సౌకర్యం వల్ల బస్సులో ప్రయాణాలు పెరిగాయన్నారు. ఆర్టీసీ బస్సులో నూరు శాతం పైగా ఆక్యుపెన్సీ రేషియో పెరిగిందని ప్రభుత్వమే ప్రకటించిందని, ప్రయాణికుల సంఖ్య రోజుకు 30 లక్షల నుండి 60 లక్షల వరకు పెరిగిందన్నారు.అయినా కూడా



ఆర్టీసీ బస్సుల సంఖ్య పెరగలేదని ఆయన అన్నారు ఆర్టీసీ నూతన బస్సులు 100 పెరిగిన డీలక్స్ ,మెట్రో బస్సులను మాత్రమే పెంచారన్నారు. దీనితో ఉచిత బస్ ప్రయాణం మెట్రో, డీలక్స్ బస్సులలో ఉండదు కాబట్టి మిగతా బస్సులలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారని గుర్తుచేశారు.కావున వెంటనే బస్సుల సంఖ్య పెంచాలని ఆయన డిమాండ్ చేశారు కార్యక్రమ ంలో సీపీఐ(ఎం) జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు ఏ లక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు పర మేశ్వర చారి, గంధం మదన్,రమేష్,జి గట్టయ్య, నందిమల్ల రాములు, మద్దిలేటి, బిసన్న ,ఎం మన్యం ,డి బాలరాజు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి : భవన నిర్మాణ కార్మిక సంఘం



నవతెలంగాణ-ఆత్మకూర్

నిర్మాణ రంగ కార్మికులకు ఇన్సూరెన్స్ అమలను ఎల్ఐసి కి అప్పజెప్పడం రద్దు చేయాలనీ, భవన కార్మిక సంఘం డిమాండ్ చేసింది.ఆత్మకూరు మండల పరిధిలోని తురాల గ్రామంలో శుక్రవారం.తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ప్రసాద్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా గ్రామంలో సభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. నిర్మాణరంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు.కార్మిక సంఘాలు పోరాటాల ఫలితంగా నిర్మాణ రంగా బోర్డు ఏర్పడి కార్మికులకు అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నప్పటికీ సహజవుగా కొనసాగుతున్న స్కీమును ఎల్ఐసి లాంటి ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పి కార్మికులకు ఇబ్బంది గలిగే ప్రయత్నం చేస్తాఉందన్నారు. ప్రమాద మరణానికి ప్రస్తు తం ఆరు లక్షల 30 వేల రూపాయలు చెల్లిస్తున్న దన్నారు. దీన్ని ఐదు లక్షల అమలు కోసం ప్రయత్నం జరుగుతోంది, దీన్ని తక్షణమే విరమించు కోవాలని డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లాకు డీసీఎల్ అధికారిని ఇద్దరి ఎల్ఓలను మండల స్థాయిలో లేబర్ కార్యాలయాలను అధికారులను నియమిం చాలన్నారు. కార్యక్రమంలో భవన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పురపాలికలో అసంపూర్తి పనులను పూర్తి చేయండి

మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి, వైస్ చైర్మన్ కర్రే స్వామి

పెబ్బేరు : పెబ్బేరు పురపాలక కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయాలని మున్సిపల్ పాలకవర్గం ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం సాయంత్రం పురపాలక కార్యాల యంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి, వైస్ చైర్మన్ కర్రే స్వామి తో పాటు పాలకవర్గం సభ్యులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పెబ్బేరు సుభాష్ చౌరస్తా నుండి కంచి చివుపల్లి వరకు బిటి రోడ్డు కోసం 15 కోట్లు నిధులు మంజూరు కాగా కంచి రావుపల్లి నుండి పెబ్బేరు జూరాల కెనాల్ వరకు బీటీ రోడ్డు పూర్తికాగా అక్కడినుండి సుభాష్ చౌరస్తా వరకు పెండింగ్లో ఉంది అన్నారు. పట్టణంలో రోడ్డు విస్తరణ లో భాగంగా 90 శాతం ఇండ్లను తొలగించామని 10 శాతం ఇల్లు తొలగించాల్సి ఉంద న్నారు. ప్రధానంగా ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణం కొరకు రెండు కోట్ల 80 లక్షలు టెండర్లు అయినప్పటికీ అగ్రిమెంటు చేయకపోవడం వల్ల పట్టణంలో పనులు అసంపూర్తిగా ఉండటంతో వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు గుర్తు చేశారు. ఇండ్లు పూర్తిగా కోల్పోయిన 64 మందికి ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను గత ప్రభుత్వము కేటాయించిందని, వారిలో 50 మందికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లలోకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారని, మిగతా వారు పట్టణ పరిధిలో స్థలాలు కేటాయించి, డబల్ బెడ్ రూమ్ పథకంలో ఇల్లు మంజూరు చేయాలని కోరారు. ఇప్పటికైనా రోడ్డు విస్తరణ బాధితుల సమస్యలు పుర పాలక కేంద్రంలోని అసంపూర్తి పనులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని పాలకవర్గం డిమాండ్ చేశారు. సమావేశంలో కౌన్సిలర్లు గోపి బాబు, పార్వతి మహేందర్ పాల్గొన్నారు.

అంబులెన్స్ వాహనాలపై.. దాతల ఫొటోలు పెట్టాలి : బీఆర్ఎస్

నవ తెలంగాణ వనపర్తి

గత ప్రభుత్వంలో జిల్లా ప్రజల ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఏడు అంబులెన్స్‌లను దాతల ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులకు మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి అందజేశారని, ఆ అంబులెన్స్ వాహనాలపై దాతల ఫొటోలు పెట్టాలని జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలో ఆరోగ్యం కోసం వ్యయప్రయాసాలు పడుతున్న పేద ప్రజలను దష్టిలో ఉంచుకొని కార్పొరేట్ ఆసుపత్రులను తలపించే విధంగా జిల్లా ఆసుపత్రిని, మాతా శిశు సంక్షేమ ఆసుపత్రిని, మెడికల్ కళాశాల మొత్తం కలిపి అన్ని సౌకర్యాలతో 300 బేడ్స్‌కు అప్ గ్రేడ్ చేసి ప్రస్తుతం 450 బెడ్స్‌కు పెంచిన ఘనత మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. ఆసుపత్రి సూపరంటెండెంట్, డాక్టర్స్, టెక్నికల్ సిబ్బంది, ఇతర సిబ్బంది గత ప్రభుత్వ అంచనాలకు తగ్గట్టు మాజీ మంత్రి సహకారంతో వైద్య సేవలు అందించారని తెలిపారు.అలాగే పేద ప్రజల ప్రాణాలు కాపాడడం కోసం నిరంజన్ రెడ్డి తన తల్లి పేరిట సొంత ఖర్చులతో దాతలను ఒప్పించి మొత్తం 7 అంబులెన్స్‌లను అత్యవసర పరిస్థితుల కోసం ఏర్పాటు చేశారన్నారు. ప్రస్తుతం ఈ ఏడంటిలో రెండు వాహనాలు జిల్లా ఆసుపత్రి పరిధిలో, రెండు వాహనాలు డీఎంహెచ్ఓ పరిధిలో ఇతరత్రా మండలాల్లో అవసరాన్ని బట్టి పనిచేస్తున్నాయన్నారు. గత సంప్రదాయాల ప్రకారం రాజకీయాలకు అతీతంగా దాతల పేర్లు, ఫొటోలు పెట్టే సంప్రదాయాన్ని అధికారులు మరచి ఎన్నికల కోడ్ పేరుతో దాతల ఫోటోలు, పేర్లు తొలగించారన్నారు.

ఆత్మకూరు డ్రైడే కార్యక్రమం

నవతెలంగాణ -ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం పట్టణంలోనే ఆరో వార్డు నందు డ్రై డే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వార్డు ప్రజలకు సీజనల్ వ్యాధులపై కరపత్రాలను పంచి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కాలనీలోని కాలువలు శుభ్రం చేయడం , బ్లీచింగ్ పౌడర్ చల్లారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, కమిషనర్ ఏ నాగరాజు, మున్సిపల్ ప్రత్యేక అధికారి డాక్టర్ శ్రీనివాస్ ,వార్డ్ కౌన్సిలర్ యాదమ్మ,ఆర్పీలు, మున్సిపల్ కార్మికులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బెక్కరి అనిత

నవ తెలంగాణ మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ వ్యవసాయ శాఖ కమిటీ చైర్మన్గా బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో మహిళ విభాగం అధ్యక్షులుగా ఆమె పనిచేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శనివారం | ఆగస్టు 31, 2024 | www.navatelangana.com

నేడు గురుకుల కళాశాలలో స్పాట్ కౌన్సిలింగ్

నవతెలంగాణ-తెలకపల్లి

మండల సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో మిగిలిపోయిన 10 సీట్లకు(ఎంపీసీ-9, బైపీసి-1) స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ఎం.నవనీత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 2024 పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లకు శనివారం ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గంటల మధ్య తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఔట్ సోర్సింగ్ సిబ్బంది జీతాలు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లేష్



నవతెలంగాణ-అచ్చంపేట

పట్టణంలోని వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ సిబ్బందికి వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం 3 నెలల జీతం బకాయిలు, 3 సంవత్సరాల పీఎఫ్ ఇవ్వాలంటూ సమ్మె నోటీసును ఆస్పత్రిలో ఉన్న డ్యూటీ డాక్టర్ తరుణ్‌కు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత 3 నెలలుగా ఆస్పత్రిలో పనిచేస్తున్న వర్కర్లకు జీతాలు ఇవ్వడం లేదన్నారు. గతంలోనే ఒకసారి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. డాక్టర్ ఏజెన్సీ కాంట్రాక్టర్‌తో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. అయినా నేటికీ పరిష్కారం జరగలేదన్నారు. ఈనెల 15 వరకు జీతాలు, పీఎఫ్ డబ్బులు ఇస్తామని ఏజెన్సీ కాంట్రాక్టర్ విటల్ నాయక్ తెలిపారు. ఈరోజు వరకు కాంట్రాక్టర్ జీతాలు చెల్లించలేదన్నారు. రెండు రోజులలో వెంటనే పరిష్కారం చేయకపోతే సెప్టెంబర్ 2న వర్కర్స్ అందరూ విధులు బహిష్కరించి నిరవధిక సమ్మె చేస్తామని తెలిపారు. ఈ రెండు రోజులలో పరిష్కారం చేయాలన్నారు. కార్యక్రమంలో ఖలీల్, శ్రీను, శ్రీదేవి, రేణమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

- సింగిల్ విండో చైర్మన్ బుడుగు శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని సింగిల్ విండో చైర్మన్ బుడుగు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల పాఠశాలాల 68వ ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. అనంతరం వివిధ గ్రామాల పాఠశాల నుంచి వచ్చిన క్రీడాకారుల విద్యార్థులను పరిచయం చేసుకున్నారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మనిషికి, మనిషికి మధ్య ప్రేమానురాగాలను ఏర్పరుస్తాయన్నారు. అదేవిధంగా విద్యార్థులలో పోటీతత్వాన్ని కూడా పెంపొందిస్తాయన్నారు. గెలుపు, ఓటములు సాధారణమన్నారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడలపై మక్కువ పెంచుకొని క్రీడలలో నైపుణ్యాన్ని చూపించాలన్నారు. మండలస్థాయి నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలన్నారు. అప్పుడే తల్లిదండ్రులకు, గ్రామానికి పేరు తెచ్చిన వారు అవుతారన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె శ్రీనివాస రెడ్డి , సింగిల్ విండో డైరెక్టర్ దండు చంద్రయ్య అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కేతపల్లి బాలమ్మ, మాజీ వార్డ్ మెంబర్స్ ఎల్లయ్య, కోలాటం మహేశాచారి, వివిధ పాఠశాలల క్రీడా ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ కుటుంబానికి సొసైటీ చెక్కు



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఈగలపెంట పోలీస్ స్టేషన్ నందు పనిచేస్తూ, పది రోజుల క్రితం చనిపోయిన కానిస్టేబుల్ శ్రీను నాయక్ కుటుంబానికి జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ సొసైటీ చెక్కును అందజేశారు. వివరాల్లోకి పోతే, కానిస్టేబుల్ శ్రీను నాయక్ విధి నిర్వహణలో భాగంగా పనులు ముగించుకొని బైక్ ప్రయాణంలో తిరిగి వస్తుండగా దురదృష్టకర ఆక్సిడెంట్ జరగడంతో పది రోజులు కింద చనిపోయిన విషయం అందరికి తెలిసినదే. పోలీస్ కోఆపరేటివ్ సొసైటీ ద్వారా వచ్చిన చెక్కును శ్రీను నాయక్ కుటుంబానికి శుక్రవారం ఎస్పీ అందజేశారు. ఇంకా శ్రీను నాయక్ కుటుంబానికి పోలీస్ డిపార్ట్మెంట్ తరపున పొందే బెనిఫిట్స్ అన్నియును త్వరగా అందుకొను విధంగా ప్రయత్నం చేస్తామని ఎస్పీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట డిఎస్పి శ్రీనివాస్, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి అండగా అనిల్ రెడ్డి

- కాంగ్రెస్ నాయకులు




నవతెలంగాణ - ఊరుకొండ

ఆపదలో ఉన్న పేద ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందించి అండగా నిలుస్తున్న పేదల ఆపద్బాంధవుడు జకినాలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. శుక్రవారం మండలం జకినాలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అమ్మపల్లి తండాకు చెందిన వద్యావత్ సోని(50) అనారోగ్యంతో మృతి చెందింది. స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి సంతాపం తెలిపి తక్షణ సహాయం కింద రూ.5వేలు, అలాగే మాజీ ఉప సర్పంచ్ కృష్ణ రెడ్డి రూ.2వేలు, అదేవిధంగా దేశ్యా నాయక్ రూ.2వేలు మొత్తం రూ.9వేలు కాంగ్రెస్ నాయకుల ద్వారా కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి శీను నాయక్, మేఘావత్ దేవిలాల్, దేశ్యా నాయక్, భాస్కర్, హరి కిషన్, రమేష్, సోమ్లా, తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఆత్మహత్య.. కేసు నమోదు

తెలకపల్లి : ఒంటిపై డీజిల్ పోసుకొని మహిళా ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై బి.నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కమ్మరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గంగారం శారద(35) అనే మహిళ శుక్రవారం కుటుంబ విషయంలో తన భర్త రాజుతో గొడవపడి తన ఒంటిపై డీజిల్ పోసుకొని నిప్పంటించుకోగా గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకుపోగా పరిశీలించిన వైద్యులు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ రిఫర్ చేయగా హైదరాబాద్ తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో కడ్తాల వద్ద శారద మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలికి ఒక కుమారుడు ఉన్నట్లు తెలిపారు. మృతురాలి తమ్ముడు మిద్దె వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అనారోగ్యంతో రేషన్ డీలర్ మృతి



బిజినేపల్లి : కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రేషన్ డీలర్, సీపీఐ మండల నాయకుడు వెంకటరమణ(57) శుక్రవారం మృతి చెందాడు. మండలంలోని వెల్గొండ గ్రామానికి చెందిన వెంకటరమణ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. 40ఏళ్లగా సీపీఐ పార్టీలో క్రియాశీలకంగా ఉండి పేదల పక్షాన పోరాటం చేశాడని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఈర్ల చంద్రమౌళి, మండల కార్యదర్శి పులిదండ కృష్ణాజీ, సీపీఐ నాయకులు గంగాధర్, భూపేష్, మంగపేట శ్రీనివాసులు, కృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బుగ్గని నాగన్న ఆయన సేవలు గుర్తు చేసుకున్నారు. ఆయన మృతి వెల్గొండలో పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వ పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయి

- ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



నవతెలంగాణ-తెలకపల్లి

రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే డాక్టర్ కె.రాజేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రామ్‌రెడ్డిపల్లిలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేపట్టిన పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం, జీరో కరెంట్ బిల్లు, ఇంటర్ సబ్సిడీ, 90శాతం మేరా రుణమాఫీ జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి నెరవేరుస్తున్నదని అయినా కూడా ప్రతిపక్ష నాయకులు తమ ఇష్టానుసారంగా విమర్శలు గుప్పిస్తున్నారన్నారు. ఇది సరికాదని ప్రజలలోకి వెళ్లి విషయం తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ మామిళ్ళపల్లి యాదయ్య, కాంగ్రెస్ నాయకులు మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

విధులతోపాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

- ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి
- కలెక్టర్ బాదావత్ సంతోష్



నవతెలంగాణ-కందనూలు/నాగర్‌కర్నూల్ రూరల్

పోలీసులు విధులతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో జిల్లా పోలీస్ కుటుంబాల ఆరోగ్య సేవలకు యూనిట్ ఆస్పత్రిని కలెక్టర్, ఎమ్మెల్యే, ఎస్పీ వైభవ్ గైకార్డు రఘునాథ్‌లు ప్రారంభించారు. డాక్టర్ మానస ఎమ్మెల్యే బీపీని చెక్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని పోలీస్ శాఖలో పని చేస్తున్న సివిల్, ఏఆర్ విభాగంలో పని చేస్తున్న హోం గార్డులు, ఆఫీసర్లు, కానిస్టేబుళ్లు, ఎస్ఐ, సీఐ, ఆపై అన్ని రకాల హోదాల్లోని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే వీలుందని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుండి పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. వెయ్యి మంది పోలీస్ కుటుంబాలతోపాటు ఆరోగ్య సేవలు వినియోగించుకునే అవకాశాలను ఏర్పాటు చేసిన ఎస్పీని అభినందించారు. ప్రజల సంక్షేమం కోసం పోలీసులు నిరంతరం తమ ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా శారీరకంగా, మానసికంగా ఎంతో ఒత్తిడిలో పని చేయాల్సివస్తోందన్నారు . ఆరోగ్యం కూడా కాపాడుకుంటేనే వ్యవస్థ పటిష్ఠంగా ఉంటుందన్నారు. పోలీసులు తమ విధులతోపాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకునేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి పోలీస్ ఆరోగ్యం కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందంటుందని, అందుకు అనుగుణంగానే పోలీసులకు ఆరోగ్య సేవలను అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని స్వరాజ్య లక్ష్మి, అడిషనల్ ఎస్పీ ఏఆర్.భరత్, డీఎస్పీలు సత్యనారాయణ, శ్రీనివాసులు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నరసింహులు, సీఐ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-కల్వకుర్తి

పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో జరుగుతున్న భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. భూముల రిజిస్ట్రేషన్ సందర్భంగా ఏమైనా సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ కోసం వచ్చే రైతులకు ఇబ్బందులు కలగకుండా మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఏదైనా సాంకేతిక సమస్య తలెత్తితే తక్షణమే పరిశీలించాలని కోరారు. ప్రతిరోజు ఎన్ని రిజిస్ట్రేషన్లు చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.

దసరా లోపల పనులు పూర్తి కావాలి : కలెక్టర్



నవతెలంగాణ-వంగూరు

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లిలో జరుగుతున్న వివిధ ప్రభుత్వ శాఖల నిర్మాణ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో కలిసి కొండారెడ్డిపల్లిలో పర్యటించి వివిధ శాఖల అభివృద్ధి, నిర్మాణ పనులు ప్రస్తుతం గ్రామంలో నిర్మాణం అవుతున్న ప్రభుత్వ పాఠశాల, గ్రంథాలయం, పాలశీతలీకరణ కేంద్రం, గ్రామ పంచాయతీ, బీసీ కమ్యూనిటీ హాల్, పశువైద్యశాల నిర్మాణం పనులను స్వయంగా పరిశీలించారు. అనంతరం కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులతో కాంట్రాక్టర్‌లతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్ల విస్తరణ, అండర్ డ్రెయినేజీ నిర్మాణం, శ్రీశైలం హైవే రోడ్డు నుంచి గ్రామం వరకు 4 లైన్స్ రోడ్డు, విద్యుద్దీకరణ లాంటి అభివృద్ధి పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పనులన్నీ అక్టోబర్ దసరా పండుగలోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు కలెక్టర్ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులకు అందుతున్న గుడ్లు, బియ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అందించే గుడ్లు చిన్న పరిమాణంలో ఉండకుండా చూసుకోవాలని ఆదేశించారు. అంగన్వాడీకి వస్తున్న విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జీవీ. రమేష్, వివిధ శాఖల అధికారులు, డీఈలు, సీడీపీఓ, ఆర్డీఓ, తహసీల్దార్, వంగూరు మాజీ జడ్పీటీసీ కేవీఎన్.రెడ్డి, ఎనుముల వేమారెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- జిల్లా వైద్యాధికారిని స్వరాజ్యలక్ష్మి

నవతెలంగాణ-కందనూలు

ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి స్వరాజ్యలక్ష్మీ తెలిపారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ అంబేద్కర్ కాలనీలో జిల్లా వైద్యాధికారి సందర్శించి డ్రై డేలో పాల్గొని నీళ్ళు నిలువ ఉన్న దగ్గర ఆయిల్ బాల్స్ వేయించారు . అలాగే సీజనల్ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ రవికుమార్, డిప్యూటీ వైద్యాధికారి డాక్టర్ వెంకట్ దాసు, సబ్ యూనిట్ ఆఫీసర్, హెల్త్ ఎడ్యుకేటర్, సూపర్ వైజర్స్, హెల్త్ అసిస్టెంట్లు , ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.



జిల్లా వాక్సిన్ స్టోర్ నీ తనిఖీ...

జిల్లా వాక్సిన్ స్టోర్‌ను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ స్వరాజ్య లక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేసి వాక్సిన్ స్టోర్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాక్సిన్ నిల్వలు రెండు నెలలకు సరిపడ అందుబాటులో ఉన్నాయని ప్రణాళిక ప్రకారం కోల్డ్ చైన్ పాయింట్లకు సరఫరా చేయాలని, ఫార్మసీ స్టోర్లో మందులను, టెస్ట్ కిట్లను ప్రణాళిక ప్రకారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపించాలని సూచించారు. వాక్సిన్ నిల్వలు, మందుల నిల్వల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ వెంకట్ దాస్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రవి కుమార్ నాయక్, జిల్లా వాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, ఫార్మసీ స్టోర్ మేనేజర్ సురేష్ కుమార్, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ ఆర్.శ్రీనివాసులు, నర్సింహ, కళ్యాణ్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



రాజకీయ లబ్ధి కోసమే విపక్షాల విమర్శలు : ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి
- రుణమాఫీ పై అపోహలు వద్దు

నవతెలంగాణ - తిమ్మాజిపేట

రాజకీయ లబ్ధి కోసమే విపక్షాలు రైతు రుణమాఫీ పై విమర్శలు చేస్తున్నారని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం తిమ్మాజీపేట మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో ఉన్న రైతు వేదికను సందర్శించరు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులతో ఆయన రుణమాఫీ పై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ పై రైతులు ఎలాంటి అపోహలు వద్దని వందశాతం రుణమాఫీ అమలు చేసి తీరుతామని అన్నారు. లబ్ధిదారులు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని గ్రామంలో లబ్ధిదారుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులై ఉండి రుణమాఫీ కానీ వారి లిస్టును అందించాలని చిన్న చిన్న పొరపాట్లు ఉంటే వెంటనే వాటిని సరిచేసి రైతులకు న్యాయం జరిగే విధంగా చూడాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలను ప్రణాళిక బద్ధంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి రైతుకు న్యాయం చేయడమే తన లక్ష్యమని అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు మండల వ్యవసాయ అధికారి కమల్ కుమార్ ఏఈఓ సంతోష నాయకులు శ్రీనివాస్ బహదూర్, మల్లయ్య గౌడ్, రవీందర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, చన్ రెడ్డి, అప్పరెడ్డి వున్నారు.



మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలో పలు కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మంతటిగడ్డ వైపు వెళ్తుండగా రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఎమ్మెల్యే అక్కడికి చేరుకొని బాధితుడిని పరామర్శించారు. మెరుగైన వైద్యం కోసం ఆస్పత్రికి తరలించారు. వైద్యులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించడంతో పాటు అంబులెన్స్ ద్వారా ఆస్పత్రికి తరలించారు.

సర్వీసింగ్ సెంటర్ ప్రారంభం



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని పాలెంలో నూతనంగా ఏర్పాటు చేసిన కార్ సర్వీసింగ్ సెంటర్‌ను ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత వృత్తి విద్య కోర్సుల ద్వారా నైపుణ్యాలను పెంపొందించుకొని స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కార్ల వినియోగం పెరగడానికి గుర్తించి సర్వీసింగ్ సెంటర్ ఏర్పాటు చేసిన యజమాని సొప్పరి పరుశరాములును అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ వెంకటస్వామి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మిద్దె రాములు, అమృత్ రెడ్డి, గంగన మోని తిరుపతయ్య , కర్నాటి తిరుపతయ్య, గోవిందు రామకృష్ణ, నాగరాజ్, చటమోని తిరుపతయ్య, వాలియా నాయక్, చిక్కోంద్ర రాములు, నగేష్ తదితరులు ఉన్నారు.

పొదుపు సంఘాల మహిళలకు ప్రమాద బీమా పాలసీపై అవగాహన

నవతెలంగాణ-అచ్చంపేట

మహిళా సంఘాల సభ్యులను ఆర్థికంగా ఎదుగుదల చేయడానికి ప్రతి మహిళా సంఘంలో సభ్యులు బ్యాంక్ లింకేజీల ద్వారా రుణాలు తీసుకుంటున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో 20 మండలాలు 461 గ్రామ పంచాయతీల పరిధిలో 1 లక్ష 75వేలా మహిళా సంఘాల సభ్యులకు ప్రయోజనం జరగనుంది. మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వం 2 ప్రత్యేక బీమా పాలసీలు అమలు చేయడం జరుగుతుంది. రుణ బీమా పాలసీ, ప్రమాద బీమా పాలసీ సహజ మరణం జరిగితే తీసుకున్న రూ.2 లక్షలు రుణం మాఫీ అవుతుంది. ప్రమాదవశాత్తు చనిపోతే తీసుకున్న రుణం పూర్తిగా రద్దు అవుతుంది. ప్రమాద బీమా పాలసీ పథకం కింద ఆ కుటుంబ సభ్యులకు రూ.10 లక్షలు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుంది. 50శాతం అంగవైకల్యం జరిగితే రూ.5 లక్షలు ఆర్థిక సాయం అందజేస్తారు. 18ఏళ్ల నుంచి 60ఏళ్ల వయసు ఉన్న మహిళా సభ్యులు అందరికి అర్హత ఉంటుంది. ఈ రెండు పాలసీలు ఏప్రిల్ నుండి అమల్లోకి వచ్చింది. గ్రామస్థాయిలో మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. జిల్లాలో 16,439 మహిళా సంఘాలు, 1 లక్ష 75,7509 మంది మహిళా సభ్యులు ఉన్నారు.

ఇప్పటికే 845 మహిళా సంఘాలలో 2,565 సభ్యులు రుణం తీసుకున్నారు. మరో 8,247 సంఘాలలో 31,866 మంది మహిళా సభ్యులు బ్యాంక్ లింకేజీల ద్వారా రుణం తీసుకునే అవకాశం ఉంది. సంబంధించిన అధికారులు గ్రామస్థాయిలో మహిళా సంఘాల సభ్యులకు సమావేశాలు నిర్వహించి ప్రమాద బీమా పాలసీలపైన అవగాహన కల్పిస్తే పేద మహిళలకు ఎంతో ప్రయోజనం జరుగుతుంది. ఏ మహిళా సంఘాల సభ్యులకు ప్రయోజనం జరుగుతుంది. డీఆర్‌డీఏ జిల్లా అధికారి చిన్న ఓబులేషు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రమాద బీమా పాలసీలపై తమ సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు. 1 లక్ష 75 వేలపైగా మహిళా సంఘాల సభ్యులకు ప్రయోజనం జరుగుతుంది. విస్తృతంగా ప్రచారం చేస్తాం.

అలుగు వర్షిని బ్రహ్మకుమారి సంస్థ ఒప్పందం వెనక్కి తీసుకోవాలి

- స్వేరో రాష్ట్ర నాయకులు గిద్ద విజయ్ కుమార్
- దేశంలో జరుగుతున్న అత్యాచారాలకు భారత రాజ్యాంగ తరగతుల శిక్షణనే శరణ్యం

నవతెలంగాణ-తిమ్మాజిపేట

బ్రహ్మకుమారి సంస్థతో ఒప్పందాన్ని రద్దుచేసి సైన్సుపై విద్యార్థులకు భారత రాజ్యాంగంపై అవగాహన కల్పించాలని స్వేరో తెలంగాణ రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఫుడ్ పాయిజన్ ద్వారా విద్యార్థులు చనిపోవడాలు నేటికీ అడ్మిషన్ల ప్రాసెస్ కొనసాగుతూనే ఉంది. రాష్ట్రంలో పేరుగాంచిన పాఠశాల గౌలిదొడ్డిలో నీటి కొరత తదితర సమస్యలతో విద్యార్థులు సతమతమవుతున్న పట్టించుకోలేని కార్యదర్శి అలుగు వర్షిని విద్యార్థుల భవిష్యత్తు చీకటి కోణంలోకి నెట్టి వేయడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. రాష్ట్రంలో 33 సీఓఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెంట్ కాలేజీలలో చదివిన విద్యార్థులు గొప్ప ఇంజనీర్లుగా డాక్టర్లుగా గొప్ప గొప్ప యూనివర్సిటీలలో సీట్లు సాధించారు. అలాంటి సీఓఈ కాలేజీలను ఫైన్ ఆర్ట్స్ కోడింగ్ పాఠశాలలను తీసివేసి ఇష్ట రాజ్యానికి సైన్స్‌ను వదిలి సనాతనం వైపు, బ్రహ్మకుమారి సంస్థతో ఎవరి ఆలోచన మేరకు ఒప్పందం కుదుర్చుకొని సెప్టెంబర్ 2న ప్రారంభం చేయబోతున్న మీ విగంతపు ఆలోచనలను వెనక్కి తీసుకొలని డిమాండ్ చేశారు. చాతనైతే రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే ప్రస్తుతం నీట్, ఎన్ఐటి, జేఈఈ మెయిన్స్ కోచింగ్ 395 మందికి మాత్రమే ఇస్తున్నారు. సంవత్సరానికి వెయ్యి మందికి కోచింగ్ ఇప్పిస్తూ సరైన వనరులు కల్పిస్తూ ఫైన్ ఆర్ట్స్ కోడింగ్ పాఠశాలల్లో యధావిధిగా తరగతులు నిర్వహిస్తూ అవసరమైతే దేశంలో జరుగుతున్న అత్యాచారాలు కొంత మేరకు అరికట్టడానికి భారత రాజ్యాంగంపై శిక్షణ తరగతులు నిర్వహించి అవగాహన కలిగి విద్యార్థులు భవిష్యత్తులో జాగ్రత్తగా మెలగడానికి చాలా అనుసంధానమైన మార్గం భారత రాజ్యాంగమే కాబట్టి బ్రహ్మకుమారి సంస్థతో ఒప్పందం రద్దు చేస్తూ సీబీసీఎస్ సిలబస్ మొదలు పెట్టాలన్నారు. అవసరమైతే ప్రతినెలలో ఒక రోజు కార్యదర్శిగా ఒక గురుకుల పాఠశాలల్లో నిద్ర చేసి విద్యార్థులతో ఫుడ్ ఫెసిలిటీ నీటి ఇతరత్రా సమస్యలను దగ్గరుండి పరిశీలన చేయాలన్నారు. పేరెంట్ కమిటీ సలహాలు, స్వేరోస్ నెట్వర్క్ నాయకులతో సూచన సలహాలు పంచుకోవాలని బ్రహ్మకుమారి సంస్థ ఒప్పందం వెనక్కి తీసుకోవాలని లేదంటే మా పేద విద్యార్థుల కోసం మేము దేనికైనా సిద్ధంగా ఉన్నామని డిమాండ్ చేశారు.



రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు

- జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

రైతు రుణమాఫీ దరఖాస్తుల కోసం వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ అధికారులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద 2 లక్షల రుణ మాఫీ కానీ రైతుల వద్ద నుంచి తీసుకుంటున్న దరఖాస్తులను జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తులు చేసు కొంటున్న రైతులకు ఏవైనా సరైన పత్రాలు లేనిచో వారికి నచ్చజెప్పి వాటిని సరిచేసుకోమని చెప్పాలని, సరియైన పత్రాలు ఉన్న రైతుల దరఖాస్తులను ఆన్లైన్లో ఎక్కించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. అలాగే సరియైన రేషన్ కార్డు లేని రైతులకు కుటుంబ నిర్ధారణ చేసి ఆన్లైన్లో ఎక్కించాలని వేదికలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ చంద్రశేఖర్ గారు ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా వ్యవసాయ విస్తరణ అధికారులు వ్యవసాయ అధికారి రైతులకు ఏ విధంగా కుటుంబ నిర్ధారణ చేసి వివరాలు తెలియ చెప్పాలని సరైనది ఉంటే అప్పటికప్పుడే ఆన్లైన్ చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శిరీష, వ్యవసాయ విస్తరణ అధికారులు బాలస్వామి, మల్లేష్, అనిల్, రవి, రవీందర్, రైతులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చుక్కాయిపల్లి మూడవ వార్డు పసుపుల ఆశన్న అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న మూడవ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుపుల నరసింహ ఆశన్న పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పసుపుల ఆశన్న కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించి, ఆశన్న భార్య నాగమ్మకి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో రెండో వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బింగి మహేష్ యాదవ్, తెలంగాణ దళిత దండు నాయకులు మల్లెల వెంకటస్వామి, బైరపోగుల శ్రీనివాస్, మీసాల కుర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ నిర్ధారణ తెలుసుకోండి : ఏవో

నవతెలంగాణ - బల్మూరు

పంట రుణమాఫీ 2024 రేషన్ కార్డు లేని రైతుల కుటుంబ నిర్ధారణ (ఫ్యామిలీ గ్రూపింగ్) రేషన్ కార్డు లేని వారికి రుణమాఫీ కాలేదు. కావున అలాంటి వారి కోసం సర్వే(కుటుంబ నిర్ధారణ) చేయడం జరుగుతుంది. పై లిస్ట్ ఉన్న రైతులు శనివారం గట్టుతుమ్మెన్ రైతు వేదిక వద్దకు రావాలని తెలిపారు. ఆ సర్వే కోసం కావాల్సిన పత్రాలు 1.కుటుంబ సభ్యుల ప్రతి ఒక్కరి ఆధార్ కార్డులు, 2.పట్టా పాస్ బుక్స్, 3.బ్యాంక్ అకౌంట్లు, 4.ధృవీకరణ పత్రం (ఈ పత్రాన్ని టీమ్ ముందు నింపి సంతకం చేయాలి. అధికారితో పాటు ఫోటో దిగి పోర్టల్‌లో అప్లోడ్ చేయాలి కావున కుటుంబ యజమాని తప్పక రావాలన్నారు.

అతిథి అధ్యాపకుల కొనసాగింపుపై హర్షం



నవతెలంగాణ-కందనూలు

ఈ విద్య సంవత్సరానికి గాను అతిథి అధ్యాపకుల కొనసాగింపును హర్షిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ఇంటర్మీడియట్ కమిషనర్, జిల్లా నోడల్ అధికారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఇంటర్ విద్యాధికారి వెంకటరమణకు గెస్ట్ లెక్చరర్ల వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందిస్తూ ప్రస్తుతం ఆర్థిక శాఖ 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఇచ్చిన G.O RT No:1219 ప్రకారంగా మన జిల్లాలో కొన్ని సబ్జెక్టులకు సంబంధించిన పోస్టులు కనిపించడం లేదు. వాటిని సరిచేసి అనుమతించగలరని, అదేవిధంగా జనరల్ ట్రాన్స్‌ఫర్‌లో భాగంగా మన జిల్లాలో డిస్టబ్ అయినా గెస్ట్ లెక్చరర్లను సమీప కళాశాలలో అడ్జస్ట్ చేయగలరని గెస్ట్ లెక్చరర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కావలి కృష్ణ, జిల్లా కార్యదర్శి రవీందర్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో అతిథి ఆధ్యాపకులు రాములు, పాండు, గఫర్, కృష్ణ గోపాల్, హారిక, సంతోష్ కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



ఉన్నత స్థానాలకు ఎదగాలి : ఎమ్మెల్యే

నవ తెలంగాణ - ఊట్కూర్

కౌన్సిలర్‌గా ఎన్నికైన కమ్మరి నరసింహ మరిన్ని ఉన్నత సస్థానాలకు ఎదగాలని మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఉట్కూర్ మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో హైదారాబాద్‌లోని బొల్లారం మున్సిపల్ 10వ వార్డు నూతన కౌన్సిలర్‌గా ఎన్నికైన కమ్మరి నరసింహకి ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆయన తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానికులు పెద్ద ఎత్తున ఘనంగా శాలవాలతో పూలమాలతో సన్మానించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఊట్కూర్‌కు చెందిన వ్యక్తి ఎల్లప్పుడూ ప్రజల సేవ చేసి ప్రజల మన్ననలు పొందిన వ్యక్తిగా ఎదిగి బొల్లారం పదవ వార్డ్ నూతన కౌన్సిలర్‌గా ఎన్నిక కావడం చాలా సంతోషకరమని అన్నారు. రాబోయే రోజుల్లో దేవుని ఆశీస్సులతో మంత్రిగా వచ్చి బొల్లారంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి వస్తానని ఆశాభవం వ్యక్తం చేశారు. తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. ప్రజల కోసం పనిచేయటమే తమ కర్తవ్యం అన్నారు. బొల్లారం మున్సిపల్ పదవ వార్డ్ నూతన కౌన్సిలర్‌గా ఎన్నికైన కుమ్మరి నరసింహ పట్ల ఎమ్మెల్యేతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు హర్ష వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బొల్లారం మున్సిపల్ నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ కుమ్మరి నరసింహ మాట్లాడుతూ ఎమ్మెల్యే గ్రామస్తులు నాయకులు ప్రజలు చూపిన అభిమానం ఎనాడు మరువలేనిది అన్నారు. తన జీవితం ప్రజల సేవకు అంకితం అన్నారు. అంతకుముందు బొల్లారం మున్సిపాల్ పదవ వార్డ్ నూతన కౌన్సిలర్ కుమ్మరి నరసింహతో పాటు స్థానిక నాయకులు అంబేద్కర్ విగ్రహాన్ని పూల మాలలు వేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి స్థానిక మాజీ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి . కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్కో టి జనార్దన్ రెడ్డి మాజీ ఎంపిటిసి శివరా మరాజు చందాపురం రవికుమార్ , లింగం , అశోక్ కుమార్ , జలాల్, కృష్ణార్జున్ రెడ్డి, జగదీష్ గౌడ్ తోపాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మాయిలను వేధిస్తే చర్యలు తప్పవు

- షీ టీం పోలీసులు



నవ తెలంగాణ - నారాయణపేట

అమ్మాయిలు, మహిళలను వేధింపులకు గురిచేస్తే చర్యలు తప్పవని షీ టీం పోలీసులు బాలరాజు, చెన్నయ్యలు హెచ్చరించారు. శుక్రవారం ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. నారాయణపేట మండల పరిధిలోని లోకయ పల్లి లక్ష్మమ్మ జాతర వద్ద షీ టీం పోలీసులు జాతరకు వచ్చిన భక్తులకు షీ టీం పై, మహిళ నేరాలు చిన్న పిల్లలపై జరుగుతున్న లైంగిక నేరాలు, సైబర్ నేరాలు తదితర విషయాలపై శుక్రవారం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం పోలీసులు బాలరాజు, చెన్నయ్య మాట్లాడుతూ మహిళలను, అమ్మాయిలను ఎవరైనా వేధింపులకు గురి చేసిన లైంగిక వేధింపులకు గురైన షీ టీమ్ పోలీసుల సెల్ నంబర్ 8712670398 కి సమాచారం అందించాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల, దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని లేదా డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు తెలుపాలని ఆకాంక్షించారు.

చట్టాలపై అవగాహన

నవతెలంగాణ - మరికల్

జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం మరికల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం బీహెచ్ ఈ డబ్ల్యు అధికారి అనిత ,రేణుక మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, చదువుతోనే సాధ్యమవుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, మనోరంజని, జ్యోతి, స్వాతి, గీత, మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

నవతెలంగాణ - గట్టు

విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన ఘటన మండలంలోని చాగదన గ్రామంలో చోటుచేసుకుంది. గట్టు ఎస్సై కేటీఎం మల్లేష్ కథనం ప్రకారం.. చాగదన గ్రామానికి చెందిన గుంజేపల్లి మునిస్వామి (41) రోజులాగే పొలం కి వెళ్లి విద్యుత్ మోటర్ ఆన్ చేసె వారు.. అలాగే గురువారం రోజులాగే పొలం కి వెళ్లి విద్యుత్ మోటార్ దగ్గర స్టార్టర్ మోటర్ ఆంజనేయ బై ఒక్కసారిగా విద్యుత్ షాక్ తగిలి గాయాలతో కిందపడిపోయారని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న పక్కన వారు గ్రహించి కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు. పోస్టుమార్టం నిర్వహించి శవాన్ని కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు. భార్య సరోజమ్మ ఫిర్యాదు మేరకు.. గట్టు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆయనకు భార్యతో పాటు ముగ్గురు పిల్లలు ఉన్నట్లు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ బాధిత కుటుంబ సభ్యులను ఆదుకోవాలని కోరారు.



ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ - నారాయణపేట



నారాయణపేట మండల పరిధిలోని లోకయపల్లి లక్ష్మమ్మ అమ్మవారి జాతర ఉత్సవాలు ఆలయ నిర్వాహకులు ప్రతి సంవత్సరం మాదిరి ఈ సంవత్సరం శ్రావణమాసం చివరి శుక్రవారం నిర్వహించారు. లోకయపల్లి లక్ష్మమ్మ జాతర ఉత్సవాల సందర్భంగా శుక్రవారం నారాయణపేట ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణికరెడ్డి డా.విశ్వజిత్ రెడ్డి దంపతులు లక్ష్మమ్మ అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యే దంపతులను పూర్ణకుంభంతో స్వాగతం పలికి వారిని ఘనంగా సన్మాన్నించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం మరియు నీటి దానం కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శివారెడ్డి, నాయకులు కోట్ల.రవీందర్ రెడ్డి, సింగారం శ్రీనివాస్ రెడ్డి, సతీష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నవరాత్రి ఉత్సవాలను..
ప్రశాంతంగా జరుపుకోవాలి : ఎస్పీ

నవ తెలంగాణ - నారాయణపేట

గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ సూచించారు. శుక్రవారం గణేష్ నవరాత్రులను దృష్టిలో పెట్టుకుని నారాయణపేట జిల్లా పరిధిలోని మండపాల నిర్వహకులకు జిల్లా కేంద్రంలోని మెట్రో గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఎస్పీ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గణేష్ మండపాల నిర్వహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని అన్నారు. ముందుగా నిర్వహకులు ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, నిమజ్జనం తేదీ, ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్సైట్ https://police portal. tspolice.gov.in ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదుచేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్ లైన్ ద్వారా అనుమతులు జారీచేస్తారని పేర్కొన్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు పోలీస్ బందోబస్తు ఏర్పాటు, అత్యవసర సమయంలో త్వరగా చేరుకొని సమస్యలు పరిష్కరించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలని సూచించారు. గణేష్ మండపాలకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలని అన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలన్నారు. వృద్ధులు, చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా తక్కువ శబ్దకాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు .. రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియో గించాలని, మండపాల్లో ఎట్టిపరిస్థితులోను డీజేలను ఏర్పాటు చేయరాదన్నారు. తదితర వివరాలను గణేష్ నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎన్. లింగయ్య, సీఐలు శివ శంకర్, చంద్ర శేఖర్, దస్రు నాయక్, రామ్ లాల్, ఎస్ఐ లు, జిల్లాలోని గణేష్ మండపాల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.





పెండింగ్ పనులను పూర్తి చేయాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



అంగన్వాడీ కేంద్రాలలో పెండింగ్ ఉన్న పనులను సెప్టెంబర్ 10 లోపల పూర్తి చేయాలనీ కలెక్టర్ బీ.ఎం సంతోష్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐ.డీ.ఓ.సీ కాన్ఫరెన్స్ హాల్‌లో అంగన్వాడీ భవనాల పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో లైట్స్ మంచిగా లేవని ట్యూబ్ లైట్లు వాడమని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలలో పెయింటింగ్, టాయిలెట్స్, తాగు నీటి సరఫరా కనెక్షన్ ఎంత వరకు పనులు పూర్తి అయ్యాయని మండలాల వారీగా ఏ. ఈ లను అడిగారు. నీటి కనెక్షన్స్ , వాటర్ ట్యాంక్స్ పెట్టించాలని వాటికి కావాల్సిన ఖర్చులను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. పెయింటింగ్ ఉన్న కేంద్రాలను అప్గ్రేడ్ చేశామని , ఇంకా చేయాల్సినవి ఎన్ని ఉన్నాయో జాబితా తయారు చేయాలన్నారు. సెప్టెంబర్ 10 లోగా పనులన్నీ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అదే విధంగా కేటీదొడ్డి అంతకుముందు పరిశీలించిన శేట్టి ఆత్మకూరు గ్రామం లోని అంగన్వాడీ కేంద్రాలలోనీ పిల్లలకు కనీసం ఏబీసీడీలు, వర్ణమాల కూడా రావడం లేదని అసహనం వ్యక్తం చేశారు. సూపర్‌వైజర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లలకు సెప్టెంబర్ నెల నుంచి ఆంగ్ల వర్ణమాల నెలలోపు అంగన్వాడీ టీచర్స్ నేర్పించే విధంగా సూపర్‌వైజర్లు సెంటర్లని విజిట్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు, జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి సుధారాణి, మిషన్ భగీరథ ఈ.ఈ శ్రీధర్ రెడ్డి, ఈ.ఈ బషీర్ అన్ని మండలాల ఏఈలు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా ఉండాలి : డీఎస్పీ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



సైబర్ నేరాలకు గురైన బాధితులకు సహాయకులుగా ఉంటూ ఫ్రిజ్ అయిన డబ్బులను తిరిగి ఇప్పించేందుకు కృషి చేయాలని, సెప్టెంబర్ నెల నుంచి 1600, 1601 సిరీస్‌తో మొదలయ్యే మొబైల్ నెంబర్ లు మాత్రమే ప్రభుత్వ గుర్తింపు నంబర్లుగా మొబైల్ వినియోగ దార్లకు అవగహన కల్పించాలని సైబర్ సెక్యూరిటీ డీ. ఎస్పీ సత్తయ్య సూచించారు. శుక్రవారం ఎస్పీ టీ. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు.. జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా లో పోలీస్ స్టేషన్ లలో సైబర్ వారియర్స్ గా విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి జిల్లాలో ప్రజలు సైబర్ నేరాలకు గురి కాకుండా మరింత అవగాహన కల్పించుట గురించి, జరిగినా నేరాలలో ఫ్రిజ్ చేసిన డబ్బులు కోర్టు అనుమతి ద్వారా తిరిగి బాధితులకు ఇప్పించుట గురించి, సెప్టెంబరు నెల నుంచి 1600,1601 సీరీస్ తో వచ్చే నంబర్స్ మాత్రమే గుర్తింపు పొందినా నెంబర్ గా మొబైల్ వినియోగ దారులు గుర్తించుట గురించి డీఎస్పీ శిక్షణ ఇచ్చారు.. ఈ సందర్భంగా సైబర్ సెక్యూరిటీ డీఎస్పీ మాట్లాడుతూ ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త మార్గాలలో మోసాలకు పాల్పడుతున్నారని, మొబైల్స్ వినియోగ దారులు జాగ్రత్త పడుతూ నేరగాళ్ల కాల్స్‌కు స్పందించక పోవడం ద్వారా సైబర్ నేరాలకు గురికాకుండా జాగ్రతపడవచ్చునని , ఆ దిశగా ప్రజలకు అవగహన కల్పించాలని అన్నారు. పెరిగి పోతున్న ఆర్థిక మోసాలకు చెక్ పెట్టేందుకు భారత ప్రభుత్వం ఆర్థిక సంస్థల ద్వారా లావాదేవీలు, సేవా సంబంధిత వాయిస్ కాల్స్‌ల కోసం ప్రత్యేకంగా మొబైల్ ఫోన్ సిరీస్‌ను కేటాయించిందనీ, బ్యాంకులు, బీమా ప్రొవైడర్లు ఇతర ఆర్థిక సంస్థల నుంచి చట్టబద్ధమైన కాల్స్‌లను మొబైల్ వినియోగ దారులు సులభంగా గుర్తించడంలో సహాయపడే విదంగా కొత్త సీరీస్ నెంబర్ లను తీసుకురావడం జరిగిందనీ అన్నారు. అవీ మొదట 1600, 1601సిరీస్ నెంబర్ తో వచ్చే కాల్స్‌ను మాత్రమే గుర్తింపు నెంబర్‌గా గుర్తించాలని , సెప్టెంబర్‌లో అమల్లోకి వచ్చే ఈ నంబర్స్ పై ప్రజలకు అవగహన కల్పించాలని అన్నారు. అలగే సైబర్ నేరాలకు హెల్ప్ లైన్ నెంబర్ గా ఉన్న 1930 బిజి వస్తే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో బాదితుల నుంచి ఫిర్యాదు తీసుకొని పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని అన్నారు. ఇలాంటి విషయాల పట్ల కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లో పోలీస్ స్టేషన్ లలో పని చేసే సైబర్ వారియర్స్ , సైబర్ సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మెను ప్రకారం భోజనం అందించాలి

- ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్ మురళీధర్ రెడ్డి

నవతెలంగాణ - మాగనూర్

విద్యార్థులకు మెను ప్రకారం భోజనం అందించాలని ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్ మురళీధర్ రెడ్డి సూచించారు. శుక్రవారం మాగనూర్ మండల పరిధిలో ఉన్నటువంటి స్కూళ్లను ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్ పెగడబండ, అడవిసత్యారం, కొల్పూర్, మందిపల్లి పాఠశాలలను సందర్శించి గణితంనకు సంబంధించిన ప్రారంభ పరీక్షను పరిశీలించి విద్యార్థుల స్థాయికి అనుగుణంగా సామర్థ్యాలు నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా పాఠశాల రికార్డులను పరిశీలించి మధ్యాహ్న భోజనం మెను ప్రకారంగా అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ కృష్ణయ్య ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ పట్టణ కేంద్రంలో ఇటీవల ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని నూతనంగా మంజూరైన కోర్టుకు తాత్కాలిక భవనంగా కేటాయించారు. ఈ క్రమంలో పంచాయితీరాజ్ శాఖ వారి విశ్రాంతిభవనాన్ని కొంత మరమ్మతులు నిర్వహించారు. శుక్రవారం తాత్కాలిక క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కార్యకలాపాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

కిరాణం షాప్ ప్రారంభం



నవతెలంగాణ - గట్టు

మండలంలోని చాగదాన గ్రామంలో న్యూ ఎంటర్ప్రైజస్ మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా కిరాణం షాప్ డీఆర్ డీఏ ద్వారా లక్ష రూపాయల రుణం తీసుకొని కిరాణ దుకాణం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీఎం సాంబశివుడు మాట్లాడుతూ డీఆర్‌డీఏ ఎంతో మందికి ఉపయోగపడుతుందని అన్నారు . మహిళలు వారి సొంత కాళ్లపై వారే నిలబడే విధంగా ఉండాలని డీఆర్డిఏ సహకారంతో కిరాణా షాప్ ని ప్రారంభించారు. దీన్ని సక్రమంగా వినియోగించుకోవాలని కిరాణంషాప్ యజమానురాలికి సూచించారు. ఈ కార్యక్రమంలోని సీసీ రామకృష్ణ , మహిళలు పాల్గొన్నారు.

మహాత్మ బసవేశ్వరుడి విగ్రహ ఆవిష్కరణ



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ పట్టణంలోని దండు క్రాస్ రోడ్డు దగ్గర ఏర్పాటు చేసిన సాంఘిక విప్లవ కారుడు మహాత్మా బసవేశ్వరుని అశ్వారుడ విగ్ర హ ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం కన్నుల పండు వగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నేరడుగం పశ్చిమాద్రి మఠం సిద్ధ లింగ గురుస్వామి, శాపూర్ గురుపాద స్వామి, పలువురు పీఠాధిపతులు, కర్ణాటక గురుమిట్కల్ ఎమ్మెల్యే శరణగౌడ,, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, బీజేపీ నాయకులు కొండయ్య వివిధ నాయకులూ ప్రజలు పాల్గొన్నారు.

పెద్దపొర్ల గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

- కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కృష్ణయ్య

ఊట్కూర్ : పెద్దపొర్ల గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కృష్ణయ్య కోరారు. శుక్రవారం పెద్ద పోర్ల గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని నారాయణపేట డీఎం లావణ్యకు వినతి పత్రంఅందజేశారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మాట్లాడుతూ మండల పరిధిలోని పెద్ద పోర్ల గ్రామంలో గ్రామ స్తులు విద్యార్థులు మక్తల్ నారాయణపేట వివిధ ప్రాంతాలకు చదువుకునేందుకు వెళ్తుంటారని పేర్కొ న్నారు. గ్రామ విద్యార్థులు ఉన్నత చదువుల నిమిత్తం ఉదయం7:00 నుంచి 7:30 కువెళ్తానన్నారని పేర్కొన్నారు . రాత్రి7:00 నుంచి 7:30 ఇంటికి వస్తూ ఉన్నారని ఇదే క్రమంలో అమ్మాయిలు చదువుల నిమిత్తం వివిధ ప్రాంతాలకు పంపియాలంటే బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొందరైతే తమ పిల్లలను చదువులను మానిపిస్తున్న పరిస్థితి గ్రామంలో నెలకొంటుందని పేర్కొన్నారు. గ్రామా నికి బస్సు లేక విద్యార్థుల చాలా ఇబ్బందులు పడుతున్నారని, దీన్నిదృష్టిలో ఉంచుకొని పెద్ద పొర్ల గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి ఆర్టీసీ డీఎం కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. సౌకర్యం కల్పించని పక్షంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆధ్వ ర్యంలో ధర్నా, రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చ రించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయ కులు బోయిన్ పల్లి నర్సింలు, రమేష్, వంశ్రప్రసాద్, అంజప్ప , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
శనివారం | ఆగస్టు 31, 2024 | www.navatelangana.com

సమయపాలన పాటించాలి

- కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎన్. ప్రతాపరెడ్డి



నవతెలంగాణ - ధరూర్

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎన్. ప్రతాపరెడ్డి అన్నారు. శుక్రవారం ధరూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ సమావేశం కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు ఎన్. ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ కాంప్లెక్స్ సమావేశానికి సమయానికి హాజరుకావాలన్నారు. హైదరాబాదులో జరిగిన డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఈ.వీ. నరసింహారెడ్డి ఆదేశాల ప్రకారం.. అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు ప్రార్థన సమయానికి హాజరు కావాలని, సాయంత్రం పాఠశాలను విడిచి పెట్టేటప్పుడు పది నిమిషాలు లేటుగా వెళ్లాలని చెప్పడం జరిగిందన్నారు. అలాగే బేస్ లైన్ టెస్ట్‌లు అన్ని స్కూలు పూర్తి చేయాలని , అందరి పిల్లలకు పూర్తి చేయాలని తెలిపారు.ప్రతి మూడో శనివారం ఖచ్చితంగా తల్లిదండ్రుల సమావేశం నిర్వహించాలని, తల్లిదండ్రుల సమావేశంలో విద్యార్థి సామర్థ్యాలను వారి తల్లిదండ్రులు ఎదుటగా ప్రదర్శిం చేటట్టు ఉపాధ్యా యులు సన్నద్ధం చేయాలని అన్నారు. అలాగే పిల్లలకు వర్క్ షీట్స్ ఇచ్చి వాటిని ప్రాక్టీస్ చేయించి పూర్తి చేయిం చాలని సూచించారు. అలాగే కాంప్లెక్స్‌లో గల ప్రతి పాఠశాల ఎఫ్ ఏ వన్ మార్క్స్ ఎంట్రీ చేయాలని మధ్యాహ్న భోజనంకు సంబంధించి టేస్టింగ్ రిజిస్టర్ మైంటైన్ చేయాలని, మధ్యాహ్నం భోజనం ఆహార పదార్థాలను డబ్బాలలో ఉంచుకోవాలని డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తెలిపారని పేర్కొన్నారు. ప్రతి పాఠశాలలో టైం టేబుల్ అమలు చేయాలని, పాఠశాలలో జరిగే వివిధ కార్యక్రమాలను ఆప్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. జిల్లా నుంచి వచ్చే ప్రతి సమాచారం పాఠశాలకు సంబంధించిన రిపోర్ట్స్ సకాలంలో అధికారులకు అందజేయాలని, ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులకు హాజరైన ఉపాధ్యాయులకు తెలిపారు. ఈ సమావేశంలో మండల నోడల్ అధికారి రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సహజం

- డీఎంహెచ్ ఓ సిద్ధప్ప



నవతెలంగాణ - గట్టు

ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని డీఎం హెచ్ ఓ సిద్ధప్ప అన్నారు. శుక్రవారం మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీహెచ్‌ఓగా పనిచేసిన హుస్సేన్ పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీ ఎం హెచ్ ఓ హాజరై మాట్లాడుతూ అంతేకాకుండా ఒకే చోట ఒకే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో11 సంవత్సరాలు ఇక్కడి పనిచేసే మంచి గుర్తింపు తెచ్చుకున్న సీహెచ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి వారికి మాత్రమే వస్తుందని అన్నారు. ఇలా ప్రభుత్వ ఉద్యోగి కైనా పదవీ విరమణ తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలోని మెడికల్ ఆఫీసర్ రాజు, మాజీ జెడ్పీటీసీ బస్సు శ్యామల హను మంత నాయుడు , మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ , మాజీ సర్పంచ్ ధనలక్ష్మి , మాజీ ఎంపీటీసీలు ఎస్ కృష్ణ , రంగస్వామి , మాజీ సింగల్ విండో చైర్మన్ అంగడీ బసవరాజ్ , వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

చాగదోనలో వేప చెట్టుకు కల్లు ..



నవతెలంగాణ - గట్టు

చాగదోన గ్రామంలో వేప చెట్టు నుంచి కల్లు కారుతున్న దృశ్యాన్ని అక్కడి గ్రామస్తులు రైతులు, వింతగా చూస్తున్నారు. గట్టు మండలం, చాగదోన గ్రామంలో రైతు, ఒరుగు నాగేష్ దొడ్డిలో వేప చెట్టుకు కల్లు కారుతోంది. ఈ దృశ్యం నాగేష్ కు అర్థం కావడం లేదని, అసలు ఏంది ఇది ఏ దేవుని మహిమ, అని చింతిస్తూ, గ్రామంలో, గౌడ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నాయకుడు, గట్టు మండలం గౌడ సంఘం, గౌరవ అధ్యక్షుడు ముని చంద్ర గౌడ్‌కు, తెలిపాడు. ఆయనతో పాటు అదే గ్రామానికి చెందిన, యువ నాయకుడు, జె,పరమేష్ స్వామితో కలిసి,యువ నాయకుడు జిత్తు గౌడ్, మాధవయ్య స్వామి, హరిబాబు, గుండ్ల ఎంకటి, వీరేష్, అక్కడికి చేరుకున్నారు, అక్కడికి చేరుకున్న వారంతా, అసలు ఇది ఏంది వింత. అసలు ఇది ఏ దేవుని మహిమ, ఇది తమ గ్రామానికి మంచి జరుగుతుందా.. లేకా చెడు జరుగుతుందా.. అక్కడికి చేరుకున్న వారంతా, ఆలోచిస్తూ వేప చెట్టుకి, కల్లు, కుండ పెట్టి, టెంకాయ కొట్టి పూజ చేశారు. ఈ సందర్భంగా ముని చంద్రగౌడ్ మాట్లాడుతూ రైతు నగేష్ దొడ్డిలోని వేప చెట్టుకు కల్లు కారుతున్న దృశ్యం చూసి ఈ వింత మామూలు వింత కాదు.. సాక్షాత్తు ఆ దేవుని మహిమ అని సోషల్ మీడియా ద్వారాతెలియజేస్తున్నామని సీనియర్ నాయకుడు, గట్టు మండల గౌడ సంఘం గౌరవ అధ్యక్షుడు, తెలిపారు, ఈ విషయం అగ్రికల్చర్ ఆఫీసర్లకు వివరించారు. అగ్రికల్చర్, హార్టికల్చర్ ఆఫీసర్లు, ఈ అద్భుతమైన ఘటన సందర్శించి, పై అధికారులకు తెలియజేయాలని సూచించారు. సరే ఏదేమైనా, చాగదోన గ్రామంలో వేపచెట్టుకి కల్లు కారుతున్న సంఘటనపై సంతోషం వ్యక్తం చేశారు.

పాఠశాలల సమస్యలపై..
ఎంఈఓకు వినతి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

అయిజ మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల కొరత, మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపించడం, అపరిశుభ్రత, తరగతి గదులకొరత వంటి సమస్యలను పరిష్కరించాలని అఖిలపక్షం నాయకులు శుక్రవారం ఎంఈఓ వినతిపత్రం అందజేశారు. భరత్ నగర్, దుర్గ నగర్ తో పాటు మండలంలోని సింధనూరు తదితర గ్రామాల పాఠశాలల్లో ఈ సమస్యలు తీవ్రంగా ఉన్నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. తాగునీరు, ఉపాధ్యాయుల కొరత, చుట్టుప్రక్కల గోడల నిర్మాణం వంటి సమస్యలు కూడా ఉన్నాయని కలెక్టర్, విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి ఈ సమస్యలను తీసుకువెళ్లి, అయిజ మండల విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలని, తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎంఈఓకి విన్నవించారు. "మన ఊరు - మన బడి" పనులు పూర్తి చేయాలని, కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇంజినీరింగ్ అధికారుల లోపభూయిష్ట ప్రణాళికల వల్ల పాఠశాలల దుస్థితి తీవ్రంగా ఉందని తెలిపారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించేలా చూడాలని, అయిజ కేజీబీవీ పాఠశాలలో ఉపాధ్యాయుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారికి సూచించారు.



బ్యాంక్ లావాదేవీలపై అవగాహన

నవతెలంగాణ - గట్టు



మండలంలోని మాచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా మేనేజర్ శివశంకర్ ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ అకౌంట్ ఓపెనింగ్ ఏ విధంగా చేయాలి తదితర అంశాలపై యూనియన్ బ్యాంక్ మాచర్ల మేనేజర్ శివకుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు అకౌంట్ ఓపెనింగ్ , మెఋకువ యూనియన్ మాస్కో పథకంలో ఎలాంటి మినిమం బ్యాలెన్స్ లేకుండా ఇన్సూరెన్స్ తో కూడిన ఏటీఎం కార్డు కూడా ఫ్రీగా ఇస్తామని తెలిపారు. అదేవిధంగా బ్యాంకు లావాదేవీలపై ఆయన క్లుప్తంగా వివరించారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జీ హెడ్మాస్టర్ రఘు , ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

త్వరగా పాఠశాల పనులను పూర్తి చేయాలి

- కలెక్టర్ బీ. ఎం సంతోష్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల పనులను త్వరతగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ బీ.ఎం సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం గద్వాల జిల్లా పరిధిలోని కేటీ దొడ్డి మండలంలోని కేజీబీవీ పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదులు, డార్మేటరీలు, డైనింగ్ హాళ్, తదితర ప్రాంతాలను తిరిగి పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న పనులను ముఖ్యంగా నీటి సరఫరా , విద్యుత్ తదితర పనులను త్వరగా పూర్తి చేయాలనీ సంబందిత అధికారులకు ఆదేశించారు. వాష్‌రూమ్‌లు వాటి సదుపాయాలు, ట్యాప్ కనెక్షన్లు ఎలా ఉన్నాయనే అంశాలపై సమగ్రంగా పరిశీలించారు. ప్రస్తుతం కేజీబీవీబీ పాఠశాల మార్లబీడులో కొనసాగుతుందని కలెక్టర్‌కు పాఠశాల సిబ్బంది తెలిపారు.పాఠశాల ప్రాంగణంలో గ్రీనరీ చెట్లు కరివేపాకు, మునగా, చింతతో పాటు రకరకాల పూల మొక్కలు నాటాలన్నారు. ఫ్లోరింగ్ మొత్తం గ్రీనరీ మరియు తరగతి గదిలో వెంటిలేషన్ సరిగా ఉండేలా చూడాలని సూచించారు. అన్ని పనులను వేగంగా పూర్తి చేసి సెప్టెంబర్ 5 లోగా పాఠశాలను ప్రారంభిం చేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కేజీబీవీ సమీపంలో ఉన్న రెసిడెన్షియల్ స్కూల్ స్థలం వివ రాలను సర్వేయర్, డిప్యూటీ తహసీల్దారును అడిగి తెలుసుకున్నారు. సర్వేయర్‌లు మ్యాప్ ద్వారా వివరాలను కలెక్టర్‌కు వివరించారు. రెసిడెన్షియల్ స్కూల్ ప్రదేశంలో రాళ్ల పాతి ఎలాంటి ఆక్రమణలు జరగకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం సబ్‌సెంటర్‌ను పరిశీలించి పెండింగ్ పనులను పూర్తి చేయాలని అధికా రులకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ స్థలం ఎన్ని ఎకరాలు ఉంది..బడ్జెట్ ఎంత వచ్చిందని, నిర్మాణానికి ఎంత సమయం పడుతుందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీ నిర్మాణానికి టెండర్లను త్వరతగిన ప్రారంభించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకోని రావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగా రావు, డీఎంహెచ్‌ఓ సిద్దప్ప, స్పెషల్ ఆఫీసర్ పద్మావతి, మిషన్ భగీరథ ఈ.ఈ శ్రీధర్‌రెడ్డి , జిల్లా కోఆర్డినేటర్ ఫర్జానా బేగం, ఎ.ఈ మోహన్ రెడ్డి,డిప్యూటీ తహసీల్దార్ సాంబ శంకర్ ,సర్వేయర్‌పెన్నయ్య వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వర్ణమాల పలకగలిగేలా చూడండి ..

అంగన్వాడీ కేంద్రాలలోని చిన్నారులకు సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు వర్ణమాలలను సరిగా పలకగలిగే స్థాయికి





చేరుకునేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ బీ.ఎం సంతోష్ అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు. శుక్రవారం కాలూర్ తిమస్ దొడ్డి మండలంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, అక్కడి పరిస్థితులను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆవరణలో పూల మొక్కను నాటారు. అంగ న్వాడీ కేంద్రాల్లో చిన్నారులు సరైన విద్యను అందుకోవడంలో కొన్ని లోపాలు ఉన్నాయని, ముఖ్యంగా వర్ణమాల నేర్పడంలో తగిన శ్రద్ధ లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. పిల్లలు వర్ణమాలను అర్థం చేసుకుని, అవి సరిగా పలకగలిగే స్థాయికి చేరుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం నుంచి యూనిఫార్మ్, స్లేట్స్ వంటి విద్యా సామగ్రి అందించడం జరుగుతుందని తెలిపారు. వాష్ రూమ్ సదుపాయాలు పక్కాగా ఉండాలని, ట్విన్ సోక్ పిట్స్ ఏర్పాటు చేయాలని ,పిల్లలకు తాగునీరు సకాలంలో అందేలా చూడాలని ఆదేశించారు. ఆర్థికాభివృద్ధికి మహిళా శక్తి యూనిట్లు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. అనంతరం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద ఏర్పా టు చేసిన మహిళా శక్తి యూనిట్లను సందర్శించారు. మహిళా శక్తి యూనిట్లలో కిరాణం, కుట్టు మిషన్ వంటి ఎంటర్ప్రైజెస్ పనితీరును పరిశీలించారు. మహిళా శక్తి యూ నిట్లు తమ స్వయం ఉపాధి కోసం ఎంతవరకు ప్రయోజనం పొందుతున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కిరాణం, కుట్టు మిషన్ ఎంటర్ప్రైజెస్‌లో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. యూనిట్ల నిర్వహణ, వాటికి అవసరమైన వసతులపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు. బ్యాంకు నుంచి లక్ష రూపాయల ఋణం పొందడం జరిగిందన్నారు. కుటుంబ స్థాయిలో ఆర్థికాభివృద్ధికి మహిళా యూనిట్లు ఎంతగానో దోహదప డతాయని, తమ స్వయం కృషితో ఎదగాలన్న భావనను కలెక్టర్ ప్రోత్సహించారు. కంప్యూటర్ డిజైన్, పాఠశాల యూనిఫార్మ్‌ల తయారీకి కావలసిన సదుపాయాలు అందుబాటులోకి తెస్తామని అన్నారు. మండల పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయుల సంఖ్య, తరగతుల వివరాలు వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లోని వసతులను పరిశీలించారు. పిల్లలను అల్ఫబెట్స్ అడగగా సమాధానం చక్కగా ఇచ్చరాని సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేసి, వారికి కావలసిన విధంగా పాఠాలు నేర్పించాలన్నారు. పిల్లలకు యూనిఫార్మ్ అందించాలని ఏ.పీ.ఎం , వీ.ఓ లను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగా రావు, జిల్లా శిశు సంక్షేమ అధికారి సుధారాణి, ప్రధానోపాధ్యాయుడు మురళి మనోహర్, అంగన్వాడీ సిబ్బంది, స్వయం సహాయక సంఘం మహిళలు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గిరి కోచింగ్ సెంటర్ గుర్తింపు రద్దు చేయాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



జిల్లా కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా కోచింగ్ నిర్వహిస్తున్న గిరి కోచింగ్ సెంటర్ గుర్తింపును రద్దుచేసి నిర్వహకులపై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) డిమాండ్ చేస్తూ డీఈవో కార్యాలయంలో సూపరింటెండెంట్ విజయలక్ష్మికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ పాఠశాల సమయాలలో కాకుండా ఉదయం, సాయంత్రం మాత్రమే శిక్షణా కేంద్రాలకు తాము అనుమతిచ్చామని, పాఠశాల వేళలో కోచింగ్ నిర్వహిణకు ఎటువంటి అనుమతి ఇవ్వలేదని విద్యాశాఖ అధికారులే చెబుతున్నారని అన్నారు. అటువంటప్పుడు జిల్లా కేంద్రంలోని భీమ్ నగర్ లో ఉన్న గిరి కోచింగ్ సెంటర్ గురుకుల నవోదయ శిక్షణ పేరుతో తరగతులను నిర్వహిస్తున్నారని , కోచింగ్ సెంటర్ పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. గతంలోనే మండల, జిల్లా విద్యా అధికారులకు దృష్టికి తీసుకువచ్చిన నిర్వహకులలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులు ఏ ఏ పాఠశాలలో చదువుతున్నారో అర్థం కావడం లేదన్నారు. ఒకవైపు పాఠశాల లో ప్రవేశం పొంది ఇంకోవైపు శిక్షణ తీసుకుంటున్నారా లేక కేవలం శిక్షణ మాత్రమే తీసుకుంటున్నారా అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేయాలన్నారు. ఒకవేళ విద్యార్థులు శిక్షణ మాత్రమే తీసుకుంటే పరీక్ష రాయడానికి బోన ఫైడ్ సర్టిఫికెట్ ఎలా సమర్పిస్తారని ప్రశ్నించారు. ఇక్కడ శిక్షణ తీసుకుంటూ గట్టు , కేటీ దొడ్డి మండలాలోని పాఠశాలలలో అడ్మిషన్లను ఇప్పిస్తూ అక్కడ అడ్మిషన్లు కొనసాగుతూ ఇక్కడ కోచింగ్‌ను ఇస్తున్నారని , దీని వెనుక లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అందరికీ ఒకే రకమైన విద్య కాకుండా అడ్మిషన్ ఒక చోట కోచింగ్ ఒక చోట తీసుకోవడంవల్ల విద్యా సమానత్వం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా , మండల విద్యా అధికారులు తమ తమ పరిధి లో ఉన్న స్థానిక కోచింగ్ సెంటర్‌లను సందర్శించి అక్కడ చదువుతున్న విద్యార్థులు పాఠశాలల్లో అడ్మిషన్లు పొందుతున్నారా లేదా వారు ఏ బోనఫైడ్ మీద గురుకుల నవోదయ పరీక్షలకు దరఖాస్తు చేశారో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇదే కొనసాగితే ఇక పాఠశాలలు ఉండవని, కేవలం కోచింగ్ సెంటర్‌లు మాత్రమే ఉంటాయని అన్నారు. గురుకుల నవోదయ ప్రవేశాలు వస్తాయనే ఆశతో ఆర్థికంగా ఇబ్బంది ఉన్న అప్పులు చేసి మరి కోచింగ్ సెంటర్‌కు విద్యార్థులను పంపుతున్నారని , విద్యార్థి చదివిన పాఠ శాలపై విచారణ జరిపితే అంతిమంగా నష్టపోయేది విద్యార్థులేనని అన్నారు. కోచింగ్ సెంటర్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని విద్యాధికారులు చెబుతున్న వారు చర్యలు తీసుకోకపోవడంతో విద్యాధికారులపై కూడా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు. పాఠశాల అనుమతి తీసుకొని ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రభుత్వ అనుమతి నిర్వహిస్తే ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. ఇప్పటికైనా జిల్లా , మండల విద్యా అధికారులు జిల్లా వ్యాప్తంగా తమతమ మండలాల పరిధిలోని శిక్షణ కేంద్రాలను సందర్శించి పాఠశాల సమయాలలోనే నడుస్తున్నాయా..? లేక ఉదయం నుంచి రాత్రి వరకు తరగతులు నిర్వహిస్తున్నారా శిక్షణ తీసుకుంటున్న విద్యా ర్థులు ఏ పాఠశాలల్లో ప్రవేశాలు పొందారో పాఠశాలలకు వెళ్లకుండా ఎవరి అనుమతి తీసుకున్నారో ఈ అంశాల పై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్ కుమార్ , వినోద్ , శివ, నవీన్ , వసంత్ తదితరులు పాల్గొన్నారు.

పశుపోషణపై అవగాహన



గట్టు : మండలంలోని ఇందువాసి గ్రామంలో సమగ్ర గ్రామీణ అభివృద్ధి ఐ వీ డీ పీ లో భాగంగా,ఎల్ టీఐ మెడి ట్రీ సహకారంతో భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారంపశుపోషణ పై అవగాహన సదస్సు నిర్వహి ంచారు. ఈ కార్ర్యమంలో పశువైద్యులు డాక్టర్ శంకరయ్య, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ మాట్లాడుతూపశువులకు సరియైన సమయాల్లో టీకాలు వేయిం చుకోవాలని, కుక్కలు, పురుగులు ముట్టినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకో వాలన్నారు. ఏదైనా జీవి సుస్తీ అయినప్పుడు వాటిని ఇతర పశువులకు దూ రంగా ఉంచాలని, ప్రైవేటు పశువుల మెడికల్‌ల ద్వారా మందులు తీసు కొని వాడకుండా ఉండాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శి శేఖర్,వేటేరినరీ అసిస్టెంట్స్, పృథ్వీ రావు, కనకరాజు,భీమన్న, అటెండర్ కాజా, గోపాలమిత్రలు ఆంజనేయులు, శివశంకర్ గౌడ్, భవిష్య భారత్ సిబ్బంది డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ బాలరాజు రాజారాం, లైవ్లిహుడ్ ఆఫీసర్స్ వెంకటేశ్వర్లు, హరి కృష్ణ, గ్రామ మొబైలైజర్ వాల్మీకి నాయుడు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జూరాలలో 42 గేట్లు ఎత్తివేత

- కొనసాగుతున్న విద్యుత్ పత్తి
- రోజు రోజు పెరుగుతున్న వరదనీరు



నవ తెలంగాణ - ధరూరు

ప్రియదర్శని జూరాల ప్రాజెక్టులో శుక్రవారం అధికారుల సమాచారం నుంచి ఆల్మట్టి నారాయణపూర్ డ్యాముల నుంచి భారీ ఎత్తున జూరాలకు వరద నీరు వచ్చి చేరుతోంది. అదే తరుణంలో జూరాలకు ఎగువ ప్రాంతం నుంచి ఇన్‌ఫ్లో 3లక్ష 20 000 వేల క్యూస్సెస్ రాగా జూరాల ప్రాజెక్టులో 42గేట్లు ఎత్తి గేట్ల ద్వారా 2లక్ష 88 వేల 761 క్యూసెక్కుల నీటిని గేట్ల ద్వారా శ్రీశైలం జలాశయంలోనికి వదులుతున్నారు అదే తరణములో జల విద్యుత్ కేంద్రం ద్వారా 5 యూనిట్ల నుంచి 19వేల 520 క్యూసెక్కుల నీరును పవర్ నుంచి వదులుతున్నారు. జూరాల ప్రాజెక్టులు నీటిమట్టం 318. 516 నీటి మట్టం ఉండగా బరగనీరు కిందికి వెళ్లడంతో ప్రస్తుతం నీటి నిల్వ 316.770 ప్రస్తుతం కొనసా గుతుంది. 4.340టీఎంసీల వాటర్ ఉంచుకొని దిగువ ప్రాంతానికి కోయిల సాగర్ 613 బీమా2 లిఫ్ట్ 750 లెఫ్ట్ కెనాల్‌కు 820 రైట్ కెనాలకు 620 క్యూసెక్కులదిరిని కెనాలకు వదులుతున్నారు. ప్రాజెక్టు మొత్తం మీద దిగువ ప్రాంతానికి 3 లక్షల 10 వేల 520క్యూసెక్కుల నీటిని శ్రీశైలం జలాశయంలోనికి వదులుతున్నట్లు పీజేపీ అధికారులు తెలిపారు.

నేడు నీటి సరఫరా బంద్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ధరూర్ మండలంలోని రేవులపల్లి నీటి శుద్ధి కర్మాగారం శుభ్రపరుస్తున్నందువల్ల శనివారం శుద్ధి చేసిన నీటి సరఫరా ఉండదని డిప్యూటీ ఎగ్జి క్యూటివ్ ఇంజినీర్ మిషన్ భగీరథ గ్రిడ్ అధికారి జీ. రవిచంద్ర కుమార్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలు గమనించాలని కోరారు.

గణేష్, నవరాత్రులను..
ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

- ఆన్‌లైన్‌లో విగ్రహాల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోవాలి
- ఎస్పీ టీ.శ్రీనివాసరావు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గణేష్ నవరాత్రులను దృష్టిలో పెట్టుకుని జోగుళాంబ గద్వాల జిల్లా పరిధిలో గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించేందుకుగాను గణేష్ నవరాత్రి మండపాల నిర్వహకులకు, ప్రజలకు ఎస్పీ టి.శ్రీనివాస రావు శుక్రవారం ఒక ప్రకటన సూచనలు చేశారు.గణేష్ మండపాల నిర్వహకులు విగ్రహాల ఏర్పాటుకు ఆన్‌లైన్ ద్వారా పోలీసుల అనుమతి తీసుకోవాల్సి వుం టుందని, ఇందుకోసం ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, నిమజ్జనం తేదీ, ప్రదేశం తదితర సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్సైట్ https://policeportal. tspolice. gov.in/ indxNew1.htm ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదుచేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్‌లైన్ ద్వారా అనుమతులు జారీచేస్తారన్నారు. గణేష్ మండపాలను ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని, మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలన్నారు. గణేష్ మండ పాలకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలని, షార్ట్ సర్క్యూట్ జరుగకుండా నాణ్యతగల వైరును ఉపయోగించాలని సూచిం చారు. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారివివరాలు, ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలని సూచించారు. వృద్ధులు, చదు వుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా తక్కువ శబ్దకాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు.. రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలని, మండపాల్లో ఎట్టి పరిస్థితులోను డీజేలను ఏర్పాటు చేయరాదని, గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో నాణ్యతగల షెడ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలం టీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శనను దృష్టిలో వుంచుకోని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియ మించాలని సూచించారు. ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు, ఇసుక ఏర్పాటు చేసుకోవాలని, గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం,పేకాట ఆడటం, లక్కీ డ్రాలు నిర్వహి ంచడం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలని, పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో రాసి సంతకం చేస్తారని పేర్కొన్నారు. మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించిన ట్లుయితే తక్షణమే డయల్ 100గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

ముమ్మరంగా బీజేపీ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు రాజేష్ స్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి ప్రారంభించారు. వచ్చేనెల 02 తేదీన సోమవారంప్రధానమంత్రి నరేంద్ర మోడీ మొదటి సభ్యత్వం తీసుకుంటారని, 03న రాష్ట్ర పార్టీ కార్యాల యంలో ప్రారంభమవుతుందనితెలిపారు. సెప్టెంబర్ 4,5 మన జిల్లా కేంద్రాలలో ప్రారంభమవుతుందన్నారు. సెప్టెంబర్ 6న మండల కేంద్రాలలో ప్రారంభంతో పెద్ద ఎత్తున సభ్యత్వాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కిష్టన్న, ప్రతాప్ రెడ్డి , వేమారెడ్డి, శేఖర్ రెడ్డి, నరసింహులు, రాజశేఖర్, శీను, గజేంద్ర, లక్ష్మన్న, సురేష్, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.